www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
రాజన్న సిరిసిల్ల
గురువారం | 24-8-2017

‘నేరెళ్ల ఘటన’పై రాష్ట్రపతికి ఫిర్యాదు

- రామ్‌నాథ్‌కోవింద్‌ను కలిసిన అఖిలపక్షం నేతలు
- సిరిసిల్ల ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు
- బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వినతి

- ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో అఖిలపక్షం నేతలు

ఎస్పీని ప్రభుత్వం కాపాడుతోంది..

- చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వమే గౌరవిస్తోంది
- బాధిత కుటుంబాలకు న్యాయం చేసేంతవరకు పోరాడుతాం
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్

- సిరిసిల్ల టౌన్

3



సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్

రాజన్నకు భారీ రాబడి

- హుండీ ద్వారా రూ.కోటి 43 లక్షల ఆదాయం
- రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

- వేములవాడ

20

ఇసుక రీచ్‌లను బంద్ చేయాలి

- నర్మాల నుంచి సిరిసిల్ల వరకు అఖిలపక్షం పాదయాత్ర

9

ముంపు గ్రామాల నిర్వాసితులకు

పరిహారం చెల్లింపులు పూర్తి చేయాలి

- చెల్లింపులకు రెండు శిబిరాలు ఏర్పాటు
- ఆర్ అండ్ ఆర్ కాలనీలో తాగునీటి సరఫరాకు ట్రయల్ రన్
- కలెక్టర్ కృష్ణభాస్కర్

3



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

గణపతిపై జీఎస్టీ భారం



- 20 శాతం పెరిగిన విగ్రహాల ధరలు
- ముడిసరుకులపై పన్నుపోటుతో తప్పని భారం
- ఉత్సవాలకు గణనాథులు రెడీ

ఆదిదేవుడు సైతం జీఎస్టీ భారం మోయక తప్పడం లేదు. జీఎస్టీ వల్ల ముడి సరుకుల ధరలు పెరగడంతో వినాయక విగ్రహాల తయారీదారులు ధరలను అమాంతం పెంచారు. మరోవైపు రవాణా చార్జీలు కూడా పెరగడం వినాయక ఉత్సవ నిర్వాహకులకు భారంగా మారింది. ధరాభారంతో ఎక్కువమంది చిన్న విగ్రహాల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. గతంలో రూ.10 వేలకు విక్రయించే విగ్రహం ఈసారి రూ.15 వేలకు పైగానే అమ్మకాలు సాగిస్తున్నారు. వినాయక చవితి వేడుకలకు మరోరోజు మాత్రమే మిగిలి ఉండడంతో ఉత్సవ కమిటీలు, యువకులు జిల్లావ్యాప్తంగా ఏర్పాట్లల్లో మునిగిపోయారు.

- ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9

ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఇసుక లారీలపై
చర్యలు తీసుకుంటాం...

● సూర సైదులు, భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో ఓవర్ లోడ్‌తో వెళ్లే ఇసుక లారీల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, కొదురుపాక వద్ద చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి అధికారులను నియమించామని జిల్లా భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి సూర సైదులు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుగు గ్రానైట్ క్వారీలు పనిచేస్తున్నాయని, ఆన్‌లైన్‌లో అనుమతులు మంజూరు చేయడంతో పాటు గ్రానైట్ రవాణా కూడా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ భూముల్లో అభివృద్ధి పనుల కోసం తీస్తున్న మట్టికి కాంట్రాక్టర్ నుంచి రూ. 25 క్యూబిక్ మీటర్ చొప్పున సీనరేజ్ నిధులను వసూలు చేస్తున్నామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇసుక క్వారీలు ఎన్ని కొనసాగుతున్నాయి ?

అధికారి: ప్రస్తుతం మానేరు వాగులో ఆరు ఇసుక క్వారీలు పనిచేస్తున్నాయి. ఇందులో చీర్లవంచ, చింతల్‌ఠాణా, కొడుముంజ, అనుపురం శాభాష్‌పల్లె, తాడూర్ ఇసుక క్వారీల నుంచి భారీ, చిన్న నీటి పారుదల శాఖలో కొనసాగే పనులతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఇసుకను అందిస్తున్నాం. సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలలో కొనసాగే పనులకు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఓవర్‌లోడ్ ఇసుక లారీల రవాణాపై దృష్టిసారించారా ?

అధికారి: జిల్లాలోని ఇసుక క్వారీల నుంచి ప్రభుత్వ పనులతో పాటు ప్రైవేటు పనులకు తరలిస్తున్న ఇసుక లారీలను నిత్యం తనిఖీలు చేస్తున్నాం. 9 నెలల వ్యవధిలో 450 లారీల యజమానులపై కేసులు నమోదు చేయడంతో పాటు రూ. కోటి మేర నష్టపరిహారం వసూలు చేశాం. ఇసుక క్వారీలలోనే ఓవర్ లోడ్ ఇసుక పోయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. క్వారీల వద్ద వివిధ ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపట్టే కంపెనీలకు చెందిన సూపర్‌వైజర్లను నియమించి పరిమితికి మించిన ఇసుకను తీసుకపోకుండా చర్యలు తీసుకుంటున్నాం

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మైనింగ్ చెక్‌పోస్ట్‌లు ఎన్ని ఉన్నాయి?

అధికారి: జిల్లాలో ఇసుక అక్రమ రవాణాతో పాటు ఓవర్ లోడ్‌లను నియంత్రించేందుకు గతంలో ఉన్న చెక్‌పోస్ట్‌లను రెవెన్యూ అధికారులు, పోలీసులు తీసివేశారు. ప్రస్తుతం మైనింగ్ శాఖ నుంచే బోయిన్‌పల్లి మండలం కొదురుపాకలో చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశాం. పోలీస్ చెక్‌పోస్ట్‌లోనే మైనింగ్ సిబ్బంది ఉంటున్నారు. త్వరలోనే కంటైనర్‌నుఏర్పాటు చేసి పూర్తి స్థాయి చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో గ్రానైట్ క్వారీలు, క్రషర్‌లు ఎన్ని ఉన్నాయి ?

అధికారి: జిల్లాలో నాలుగు గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. గ్రానైట్‌ను తరలించేందుకు ఆన్‌లైన్‌లోనే అనుమతులు తీసుకుంటే వాటి ఆధారంగా మైనింగ్ శాఖ నుంచి అనుమతులను అందిస్తున్నాం. అనుమతుల్లో ఉన్న దాని ప్రకారమే గ్రానైట్‌ను తరలించాలి. జిల్లాలో తొమ్మిది క్రషర్‌లు పనిచేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్‌లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం.



● పెంపుడు జంతువులతో ప్రబలుతున్న వ్యాధులు

● విశ్వాసానికి మారుపేరుగా నిలుస్తున్న శునకాలు

ముద్దొచ్చే జంతువులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : మనుషులకు, జంతువులకు మధ్య విడదీయరాని బంధమే ఉంటుంది. పశువులు వ్యవసాయ రంగంలో తోడుగా నిలిస్తే, కోళ్లు, పక్షులు, కుక్కలు విశ్వాసానికి మారుపేరుగా కుటుంబంలో మనుషులుగా కలిసి పోతాయి. కోళ్లు, పక్షుల వల్ల కొన్ని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పెంపుడు జంతువుల వల్ల వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

● మైకోబ్యాక్టీరియం ఏవీఎం

మైకోబ్యాక్టీరియం ఏవీఎం అనే బ్యాక్టీరియా వల్ల పక్షి జాతుల్లో క్షయ వ్యాధి ప్రబలుతుంది. పెంపుడు జంతువుల్లో ఉండే ఏవీయన్ ట్యూబర్ క్యులోసిస్‌తో బ్యాక్టీరియాలు మనిషికి ప్రమాదభరితమైన అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంట్లో క్షయ వ్యాధిగ్రస్థులు ఉంటే కోళ్లు, పక్షులను పెంచవద్దు.

● హిస్టోప్లాస్మసిస్ వ్యాధి

హిస్టోప్లాస్మసిస్ వ్యాధి పక్షులు, కోళ్లకు చెందిన ఎరువు అధికంగా ఉండే నేలలో ఒక రకమైన ఫంగస్ ద్వారా వస్తుంది. ఈ వ్యాధి పక్షులకు సోకదు. మనుషులకు, కుక్కలు, పిల్లులు, పశువులు, గొర్రెలు, గుర్రాలకు సోకుతుంది. మనుషులలో జలుబు, జ్వరం, పొడి దగ్గు వస్తాయి.

● క్రిస్టో కోకోసిస్

కోళ్ల గబ్బిలాల రెట్ట ఉన్న ప్రదేశాల్లో పని చేసే వారు మాస్క్‌లు ధరించాలి. క్రిస్టో కోకోసిస్ అనేది కూడా కోళ్లు, పక్షుల ఎరువు అధికంగా ఉండే నేలల్లో ఫంగస్ ద్వారా పెరిగి గాలి ద్వారా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. రెట్టను పావురాల గూడులను సమీపించినపుడు వ్యాధి మనుషులకు వచ్చే ప్రమాదం ఉంది.

● ఏవియన్ ఇన్‌ఫ్లూంజా..

ఇది వైరస్ వల్ల బర్డ్ ఫ్లూ లాగా ఉంటుంది. అడవి పక్షులు తమపేగుల్లో ఉంచుకుని సంచరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చేస్తాయి. ఈ వైరస్ వల్ల వాటికి ఎలాంటి హాని జరుగదు. కోళ్లు, బాతులు, టర్కీ కోళ్ల వంటి పెంపుడు పక్షులకు ఈ వైరస్ ప్రాణాంతకంగా ఉంటుంది. ఈ వ్యాధికి మనుషులు గురైతే జలుబు, జ్వరం, శ్వాసతీసుకోవడం కష్టంగా మారుతుంది. జ్వరం ఉండడంతో పాటు కండరాల నొప్పులు, తలపోటు, దగ్గు కూడా వస్తుంది.

● క్లమేడియాస్టికై

క్లమేడియాస్టికై అనేది బ్యాక్టిరియాను పోలిన ఒక సాధారణ జీవి, ఇది ప్రపంచవ్యాప్తంగా వంద పక్షి జాతుల్లో వ్యాధిని కలిగిస్తుంది. పక్షుల్లో చిలుకలు, వంగిన ముక్కు కలిగిన వాటికి వస్తాయి. స్మాలో ఎలోనెల్లోసిస్ బ్యాక్టిరియా వల్ల వచ్చే వ్యాధి. కలుషితమైన కోడి గుడ్డు, మాంసం సరిగా ఉడకకపోవడం వల్ల ఈ వ్యాధి మనుషులకు వస్తుంది. పసిపిల్లల్లో ఈ వ్యాధి తీవ్ర అస్వస్థతకు గురవుతుంది.



ముందస్తుగా టీకాలు వేయించాలి...

డాక్టర్ అంజిరెడ్డి, పశు వైద్యాధికారి



పెంపుడు జంతువులకు ముందస్తుగా టీకాలు వేయించాలి. దీంతో గాయపర్చిన ప్రమాదం సంభవించదు. పెంపుడు జంతువులను నిత్యం శుభ్రంగా ఉంచాలి. కొన్ని పెంపుడు జంతువుల వల్ల ఏర్పడిన బ్యాక్టీరియాలు మనిషిలో అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంట్లో క్షయ వ్యాధిగ్రస్తులు ఉంటే కోళ్లు, పక్షులను పెంచవద్దు. అస్తమా వ్యాధిగ్రస్థులు పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాటి నుండి వెలువడే చిన్న చిన్న క్రిములు తీవ్ర అస్వస్థతకు గురి చేస్తాయి.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం

నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20



అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

చారెడు జీతం.. బారెడు పని...

మల్లారపు పురుషోత్తం, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ఉద్యోగ వాయిస్

సిరిసిల్లటౌన్: కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి. కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చారెడు జీతామిచ్చి బారెడు పని చేయించుకుంటున్నారు. పదో పీఆర్‌సీ ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలు పెంచాలి. విద్యాశాఖలోని మహిళ ఉపాధ్యాయులకు వర్తించే ఆకస్మిక సెలవులు 20, ప్రత్యేక ఆకస్మిక సెలవులు వర్తింపజేయాలి. వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతి సెలవును మంజూరు చేయాలి. ఉచిత వైద్యం కోసం హెల్త్‌కార్డులు జారీ చేయాలి. వేసవి సెలవుల్లో వేతనాలను చెల్లించాలి. ఆది వారం, ఇతర సెలవు రోజుల్లో పనిచేసిన వారికి మరుసటి రోజు సెలవు ఇవ్వాలి. స్పెషల్ ఆఫీసర్లను, ఉపాధ్యాయులను, సిబ్బందిని రెగ్యూలర్ చేయాలి. రాష్ట్రంలో 6 నుంచి 10వ తరగతి వరకు కేజీబీవీను నిర్వహిస్తున్నారు. మూడు తరగతుల నిర్వాహణకు ఇచ్చే జీతాల డబ్బుతో ఐదు తరగతులు నిర్వహించి ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి తక్కువ జీతాలను చెల్లిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని కేజీబీ వీల వేతనాల కంటే మన రాష్ట్రంలోనే వేతనాలు చాలా తక్కువ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 9, 10 తరగతులకు నిర్వహణకు అవసరమైన డబ్బును అదనంగా కేటాయించినట్లయితే ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు మెరుగైన జీతాలు చెల్లించవచ్చు.

ఎస్పీని ప్రభుత్వమే కాపాడుతోంది

- అమరవీరుల ఆత్మలు ఘోషిస్తాయి
- న్యాయం జరిగే వరకు పోరాడుతాం
- బీజేపీ అధికార ప్రతినిధి బండి సంజయ్

సిరిసిల్ల టౌన్ : నేరళ్ల సంఘటనలో బాధ్యులైన వారిలో ఒకరైన ఎస్సైని సస్పెండ్ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని, జిల్లా ఎస్పీపై చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే గౌరవిస్తూ అమరవీరుల స్మారక సమావేశాలకు పంపడం సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లడక్ ఇండో చైనా బార్డర్‌లో అమరవీరుల స్మారకార్థంగా నిర్వహించే సమావేశానికి జిల్లా ఎస్పీని పంపించడం పై రాష్ట్ర ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని అసహించుకుంటున్నారని అన్నారు. జూలై 3న సమావేశానికి ఎంపికైన వారి పేర్లతో కూడిన ఉత్తర్వులను కేంద్ర హోంశాఖ విడుదల చేయగా అందులో జిల్లా ఎస్పీ పేరు కూడా ఉందని అన్నారు. జూలై 4న అర్ధరాత్రి నేరెళ్ల సంఘటనలో సంబంధంలేని అమాయకులైన 8 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఐదు రోజుల పాటు చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. ఒకే నెంబర్ లారీతో వంద లారీలు ఎలా నడుపుకుంటారన్నారు. ఒక వే బిల్లుతో వంద లారీల ఇసుకను డబుల్ బెడ్‌రూంల పేరుతో దోచుకుంటున్నారని అన్నారు.జిల్లా ఎస్పీపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, హైకోర్టులో రిట్ పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నేరళ్ల సంఘటనపై ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ చేయలేదని ఆరోపించారు. లీగల్ ఒపీనియన్ పేరుతో డీఎస్పీ తాత్సారం చేస్తూ పెండింగ్‌లో పెడుతున్నారని డీఎస్పీ కూడా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగిరావాలని ఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేరళ్ళ ఘటన చల్లారిపోయిందని ప్ర భుత్వం అనుకుంటుందని బాధితులు, బాధిత కుటుంబాలకు న్యాయం చేసేంతవరకు రాజకీయాలకు అతీతంగా పోరాడుతామన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు రవీందర్, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండెల్లి వేణు పాల్గొన్నారు.

రెండో రోజుకు దళితుల రిలే నిరాహారదీక్ష


ఎల్లారెడ్డిపేటలో దీక్ష చేస్తున్న గొల్లపల్లి దళితులు

ఎల్లారెడ్డి పేట: దళితులకు సంబంధించిన పట్టా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని డబుల్ బెడ్ రూంల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో వివాదం తారాస్థాయికి చేరుతోంది. మా భూములు మాకే చెందాలంటూ రాచర్ల గొల్లపల్లికి చెందిన 21మంది దళితులు బుధవారం రెండో రోజు కూడా దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా బాధిత దళితులు మాట్లాడుతూ 1962లోనే 3ఎకరాల 2గుంటలల్లో అప్పటి ప్రభు త్వం సర్వే నెంబర్ 126/2లో పట్టాలు ఇచ్చిందని అప్పటి నుంచి ఈ భూములను తాతలు తండ్రుల కాలం నుంచి అనుభవిస్తున్నామన్నారు.

మాకు ఏలాంటి నోటీసులు అధికారికంగా ఇవ్వకుండా ఆభూమిని రెవె న్యూ అధికారులు స్వాధీనం చేసకుని డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలకు కేటాయించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం దళితులకిచ్చిన భూములను తిరిగి లాక్కోవ డం ఎంతవరకు సమంజసమా అని ప్రశ్నించారు. కరీంనగర్ డెయిరీ కేంద్రం సమీపంలో 12ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా ఉద్దేశ్య పూర్వకంగానే దళితుల భూమిని గుంజుకొని మాకు అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. అఖిల పక్షం నాయకులు చాకలి రమేశ్, పందిర్ల నారాయణ గౌడ్, బొల్లి లింగం, కానాపురం లక్ష్మన్, బుగ్గరెడ్డి, దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

● జంతర్‌మంతర్‌వద్ద ప్లకార్డులతో జేఏసీ ప్రదర్శన

మాల మహానాడు ఆధ్వర్యంలో దళితుల మహాధర్నా కార్యక్రమం డిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద జరుగుతుండగా ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డిపేట నుంచి జేఏసీ కన్వీనర్ దాసరి గణేశ్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు సద్దాం తదితరులు వెళ్లారు.

గొల్లపల్లి దళితుల భూము ల్లో ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేపట్టడానికి శంకుస్థాపన చేశారని, దీని మూలంగా దళిత కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని అక్కడే ఉన్న జేఏసీ చైర్మన్ కోదండరామ్ దృష్టికి తీసుకపోయారు. అంతే కాకుండా ప్లకార్డులు పట్టుకొని ప్రదర్శన చేపట్టారు. భూములను లాక్కోవడం అన్యాయమని అభివృద్ధి పేరిట దళితుల భూములను గుంజుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కేసీఆర్, చంద్రబాబులు దళిత ద్రోహులుగా మారారని జంతర్‌మంతర్ వద్ద ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు.

నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్


సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : మిడ్‌మానేరు ముంపు గ్రామాలకు సంబంధించిన నిర్వాసితులకు ఇండ్ల ప రిహారం, ఇతర పరిహారం డబ్బులు ఆగస్ట్ నెలాఖరులోగా చెల్లింపులు పూర్తి చేయాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో మిడ్ మానేరు ప్రాజెక్ట్ సమస్యలు, పరిహారం చెల్లింపులపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మిడ్‌మానేరుకు సంబంధించి 276 ఇండ్లకు పరిహారాలు చెల్లించాల్సి ఉందని వెంటనే చెల్లించాలని అన్నారు.

ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలను 1,700ల మంది లబ్ధిదారులకు నెలాఖరులోగా అందించాల ని తెలిపారు. పరిహారం చెల్లింపు కోసం రెండు శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో తాగునీటి సరఫరా ట్రయల్ రన్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరిహారం చెల్లింపులపై అలసత్వం వహించవద్దని ఆర్‌అండ్ ఆర్ కాలనీలో విద్యుత్ ఇతర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు చెల్లించాలని...
ఇళ్లకు తాళాలు వేసిన బాధితులు

- సిరిసిల్లలో అగ్రిగోల్డ్ ఏజెంట్ల నిర్వాకం

సిరిసిల్ల రూరల్ : కష్టపడి కూలీ పనిచేస్తూ వచ్చిన డబ్బులను ప్రైవేట్ కంపెనీలు జమ చేసుకోని తిరిగి ఇవ్వడంలేదంటూ బాధితులు బుధవారం సిరిసిల్లలోని అగ్రిగోల్డ్ ఫార్మా ఎస్టేట్ ఇండియా ప్రైవేట్ లిమిటేడ్‌లో పనిచేసిన ఏజెంట్ల ఇండ్లకు తాళాలు వేసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పట్టణంలోని సుందరయ్యనగర్, సిక్కువాడి ప్రాంతాల ప్రజలు అగ్రిగోల్డ్ ఫార్మాఎస్టేట్ కంపెనీలో పనిచేసే కొడం జగదీష్, మేకల ముత్తమ్మ, దీకొండ రమేష్ అనే ఏజెంట్లుకు ప్రతి నెల డబ్బులు చెల్లించారు. 30 మంది వరకు రూ. 50వేల నుంచి లక్ష వరకు చెల్లించారు. ఇటీవల అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడటంతో బాధితులు ఆందోళనకు గురయ్యారు. ఏజెంట్ల ఇండ్లకు వెళ్లి డబ్బులు చెల్లించాలని ఫిర్యాదు చేయగా కంపెనీ కేసు కోర్టులో కొన సాగుతున్నందున తీర్పు వచ్చిన వెంటనే చెల్లిస్తామని ఏజెంట్లు చెప్పారు. ఆరు నెలలు గడిచినా డబ్బులు చెల్లించక పోవడంతో బాధితులు బుధవారం ఏజెంట్ల ఇండ్లకు తాళాలు వేసి పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చి సీఐ శ్రీనివాస్‌రావుకు ఫిర్యాదు చేశారు. మా డబ్బులు ఇప్పించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో బల్వీర్‌సింగ్, అజిత్‌సింగ్, చాంద్‌కౌర్, బూదనాలక్ష్మీ, తారసింగ్, కొమ్ము ఎల్లవ్వ, సర్జీత్‌కౌర్, సోనుకౌర్ ఉన్నారు.

మట్టి వినాయక
ప్రతిమలనే ప్రతిష్ఠించండి

- కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లా ప్రజలు మట్టితో చేసిన వినాయక ప్రతిమలను ప్రతిష్టించి పూజించుకోవాలని జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం మట్టి వినాయకులపై కలెక్టర్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. రసాయన రంగులు కలిగిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తే జలచరాలకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. నీటి వనరులు కూడా కలుషితం అవుతాయని దీనిని దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి పూజించాలని కోరారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

వీర్నపల్లి : మండలంలోని రంగంపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి బుధవారం జడ్పీటీసీ తోట ఆగయ్య భూమిపూజ చేశారు.స్పెల్ బీ పోటీలో విజేతగా నిలిచిన ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ స్థాయి విద్యాబోధన గురించి తెలుసుకోవడానికి విజ్ఞాన యాత్రకు వెళ్లి వచ్చిన సువాని, మౌనిక అనే విద్యార్థులను జడ్పీటీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అందె సుభాష్, మాజీ ఎంపీపీ ఎలుసాని మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ సుతారి మల్లవ్వ, ఎంపీటీసీ ఎడ్ల మణెమ్మ, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీరాంనాయక్, మండల నాయకులు సాగర్, మల్లేశం, మల్లయ్య, బుగ్గయ్య, రఫీ, శేఖర్, చంద్రంలు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

● టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్వకుంట్ల గోపాల్‌రావు

ముస్తాబాద్ : దళితుల అభ్యున్నతికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్వకుంట్ల గోపాల్‌రావు పేర్కొన్నారు. మండలంలోని మోమినికుంటలో దళితులకు భూపంపిణీ కార్యక్రమంలో భాగంగా గతంలోనే మూడెకరాల భూమిని అందించిన మహిళా రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద, క్రిమిసంహారక మందులు, ఎరువులు, స్ప్రేయర్స్‌లను ఉచితంగా అందించారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి దళితుల ఔన్నత్యానికి కృషి చేస్తోందన్నారు. సీఎం కేసీఆర్ నిరంతరం రైతు సంక్షేమం కోసం యోచిస్తున్నారన్నారు.

ఉచిత ఎరువులు, వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందిస్తున్నారన్నారు. మంత్రి కేటీఆర్ సిరిసిల్లను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల భాగస్వామ్యం ద్వారానే సత్ఫలితాలు వస్తాయన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ జనగామ శరత్‌రావు, ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, ఎఎంసీ చైర్మన్ బత్తుల అంజయ్య, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము బాలయ్య, విండో చైర్మన్‌లు కనమేని చక్రధర్‌రెడ్డి, తన్నీరు బాపురావు, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ ద్యావతి పండరి, రాజు, ఏవో వెంకటేశ్, ఏఈవో శ్రీలత, మహిళారైతులు తదితరులు పాల్గొన్నారు.


మహిళా రైతులకు వ్యవసాయ సామగ్రిని అందిస్తున్న గోపాల్‌రావు, శరత్‌రావు తదితరులు

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

సిరిసిల్ల రూరల్ : మండలంలోని పెద్దూర్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత దుస్తులను బుధవారం గ్రామ ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అదిపల్లి లక్ష్మీదేవయ్య, ఉపసర్పంచ్ జెట్టి దేవయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు గణాధి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉత్తం విజయ్‌కుమార్, సత్యం, వనలత, పద్మ, శ్రీదేవి, ప్రమీల, రమ, మహేష్, తార విద్యార్థులు పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు

కేజీబీవీలో విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్ల పంపిణీ

వీర్నపల్లి : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లను బుధవారం డిప్యూటీ తహసీల్దార్ జయంత్ పంపిణీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీరాంనాయక్, టీడీపీ మండల అధ్యక్షుడు గద్దరాశి భగవంతం మండల నాయకులు మాడుగుల మల్లేశం, పెడతనపల్లి శేఖర్, నీలం రాజేష్, బోయిని లింబయ్యలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

ముస్తాబాద్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వడ్లకొండ వాణి అనే యువతి విద్యాసామగ్రిని బుధవారం అందించారు. వాణి పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులకు పెన్సిళ్లు, పెన్నులు అందించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం విజయలక్ష్మీ, కరుణశ్రీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గంభీరావుపేట: గంభీరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన 8 మందికి ఈ సందర్భంగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాపగారి భూలక్ష్మి, ఉప స ర్పంచ్ అక్కపల్లి బాలయ్య, ఈవో రాజిరెడ్డి, ఎంపీటీసీలు హమీద్, కమలాకర్, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌అలీ, వార్డు సభ్యులు లక్ష్మణ్, సంజీవులు, శ్రీనివాస్‌రెడ్డి నాయకులు అభిలాష్‌లు ఉన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

మృతురాలి కుటుంబసభ్యులకు పరామర్శ

ఇల్లంతకుంట: మండలంలోని రేపాక గ్రామానికి చెందిన ఖాజాబీ మరణించగా ఆమె కుటుంబసభ్యులకు ఎంపీపీ అయిలయ్య బుధవారం పరామర్శించారు. ఖాజీబీ అనారోగ్యంతో మృతిచెందగా కుమారులైన మహమ్మద్ హుస్సేన్, జకీర్, నజీర్, అలీంలతో పాటు పాత్రికేయుడైన సలీంను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భూపతిరెడ్డి, ఎంపీటీసీ నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మీసరగండ్ల అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేద్దాం..

● సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు

ముస్తాబాద్ : ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ ఏ నుగు విజయరామారావు పేర్కొన్నారు. మండలంలోని మోర్రాయిపల్లె గ్రామంలో తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న తడి, పొడి చెత్తబుట్టలు, 760ని గ్రామస్థులకు అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సందుపట్ల పద్మ, ఎఎంసీ ఛైర్మన్ బత్తుల అంజయ్య, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాసా, విండో ఛైర్మన్ కనమేని చక్రధర్‌రెడ్డి, పీఎసీఎస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఉపసర్పంచ్ సోమ దుర్గయ్య, కారోబర్ మెంగని రాజు, కుడుకుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.


చెత్తబుట్టలను విజయరామారావు తదితరులు

మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన సదస్సు

సిరిసిల్ల టౌన్ : ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు.... మట్టి వినాయక విగ్రహాలే ముద్దు అన్న నినాదంతో బుధవారం సిరిసిల్ల పట్టణంలోని విజ్ఞాన్ కాన్సెప్ట్, శుభోదయ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు మట్టితోనే వినాయక ప్రతిమలను రూపొందించారు. రసయానాలతో వినాయక విగ్రహాలను రూపొందించడం వల్ల జరుగు నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ కాన్సెప్ట్ ప్రిన్సిపల్ గణేష్ శుభోదయ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మట్టి విగ్రహాలతో విజ్ఞాన్ కాన్సెప్ట్ విద్యార్థులు

అవగాహన సమావేశం

ఇల్లంతకుంట : అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిదండ్రులకు బుదవారం అవగాహన సమావేశాలు జరిగాయి. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిర మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థుల అసిస్‌మెంట్‌పై అధ్యయనం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కూనబోయిన బాలరాజు, అంగన్‌వాడీ టీచర్లు రహీమున్నీసా, ఒగ్గు విజయలక్ష్మి, అరుణ, బాబాయిలతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'17న విమోచన దినాన్ని నిర్వహించాలి'

ఇల్లంతకుంట : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని 17న అధికారికంగా నిర్వహించాలని కోరుతూ వైసీపీ నాయకులు బుధవారం డీటీ మాజీద్‌కు వినతి పత్రం సమర్పించారు. మండలశాఖ అధ్యక్షుడు తునికి తిరుపతి ఎల్లయ్య, సావనపెల్లి చంద్రం, కనుకయ్య, సార చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మొక్కను రక్షించుకోవాలి

● సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్
● ఈజీఎస్ పనులపై సమీక్ష...


మాట్లాడుతున్న ఏపీడీ చిరంజీవి

ముస్తాబాద్ : మండలంలో జరగుతున్న ఉపాధి హామీ పనులపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండలానికి 68 వేల మొక్కలు నాటడం లక్ష్యం ఉండగా 41 వేల మొక్కలను ఇంతవరకు నాటామన్నారు. మరో 27 వేలు నాటాల్సింది ఉందన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ చిరంజీవి, ఏపీవో మల్లయ్య, జడ్పీటీసీ జనగామ శరత్‌రావు, ఎఎంసీ చైర్మన్ బత్తుల అంజయ్య, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, సర్పంచ్ పండరి, మండల కోఆప్షన్ మెంబర్ అన్వర్‌పాషా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పున్నం చందర్



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: తెలంగాణ సైకలాజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సిరిసిల్లకు చెందిన కె పున్నంచందర్‌ను ఎంపిక చేస్తూ బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ ఉత్తర్వులు జారీ చేశారు. పున్నం చందర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడంపై జిల్లా సైకాలజిస్ట్‌లు అంజనేయులు, భీమనాథుని నరేందర్, ఆడెపు వేణు, రాములు, నాగజ్యోతి, కృష్ణహరి, చంద్రమౌళిలు అభినందించారు.

ఎస్సీ యూనిట్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

తంగళ్లపల్లి: ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం మండల పరిషత్ కార్యాలయంలో అధిరారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ అభ్యర్థుల నుంచి 73 యూనిట్లకు దరఖాస్తులు ఆహ్వానించగా 900 మంది దరఖాస్తులు చేసుకున్నారు. బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 542 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎంపీడీవో మదన్ మోహన్, ఈఓపీఆర్డీ రవీందర్, సూపరిండెంట్ మురళీదర్‌శర్మ, ఐకేపీ ఏపీఎంలు పవన్‌కుమార్, సుధాకర్, బ్యాంకుల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల సందర్భంగా మండల పరిషత్ అవరణ అభ్యర్థులతో కిక్కిరిసిపోయింది.

దుకాణాల్లో తూనికల అధికారుల తనిఖీలు

గంభీరావుపేట : మండల కేంద్రంలోని పలు వ్యాపార దుకాణాల్లో తూనికల, కొలతల అధికారులు బుధవారం ఆకస్మీకంగా తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారులల్లో ఉన్న వ్యాపార షాపుల్లో జిల్లా తూనికల, కొలతల అధికారి విజయ్‌కుమార్ సోదాలు చేశారు. ఎలక్ట్రికల్, కిరాణ దుకానాలకు వెళ్ళి సామాగ్రికి ఉపయోగించే కాంటాలను పరిశీలించారు. దాంతో పాటు పలు మోజర్‌మెంటు, దుకాణాల్లో అమ్ముతున్న వస్తువుల తయారీ ముద్రణలను, బ్యాచ్ నెంబర్‌తో పాటు కంపెనీ పేరులను క్షుణ్ణంగా పరిశీలించారు. తూనకల్లో అవకతవకలకు పాల్పడినా, నాసిరకం వస్తువులను విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు అధికారులు సూచించారు.


ఎలక్ట్రికల్ షాపులో తూనికల, కొలతల అధికారులు తనిఖీలు

ఆంధ్రజ్యోతి
5
వేములవాడ
గురువారం 24 ఆగస్టు 2017
వేములవాడ, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, కోనరావుపేట

ఎల్‌ఈడీ బల్బులను అందించాలని వినతి

వేములవాడ టౌన్ : వేములవాడ రూరల్, అర్బన్ మండలాల్లో ప్రజలకు అందుబాటులోకి ఎల్‌ఈడీ బల్బులను తీసుకురావాలని సెస్ ఛైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రంలోని సెస్ కార్యాలయంలో ఆయనను కలిసి మండలంలో లోవోల్టేజీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణాలకు ఎల్‌ఈడీ బల్బుల అందించినట్లు గ్రామీణ ప్రాంతాలకు కుడా అందించాలని ఆయన కోరినట్లు తెలిపారు.

హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలి

● నాంపెల్లిలో ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఆర్‌డీఏ

వేములవాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ రవీందర్ అన్నారు. మండలంలోని నాంపెల్లి గ్రామంలోని పల్లేగుట్టలో ఉపాధి పనులను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు 65మంది కూలీలు పనులు చేస్తుండగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు గడిచిన మూడు నెలలుగా వేతనాలు అందడంలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మరో 4రోజుల్లో కూలీల ఖాతాల్లో వేతనాలు వేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం అనుపురం ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్మిస్తున్న కిచెన్ షెడ్ నిర్మాణాన్ని పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సర్పంచ్ వ్యాకల రవికి సూచించారు. నాంపెల్లి గుట్టపై హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. నాటిన ప్రతి మొక్కపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏపీవోకు సూచించారు. ప్రతి గ్రామంలో 40వేల మొక్కలు తప్పనిసరిగా నాటాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీడీవో వేణుగోపాల్, ఏపీవో ఆనంద్‌కుమార్ తదితరులు ఉన్నారు.


ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ

మహారాష్ట్ర గవర్నర్ సభ భద్రత ఏర్పాట్లపై పరిశీలన


సభ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేస్తున్న డీఎస్పీ

కోనరావుపేట: మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి రానున్నారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసే సభ స్థల పరిశీలన కోసం బుధవారం వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ వచ్చారు. కాగా సెప్టెంబర్ 2వ తేదిన నిర్వహించే సభకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, ఎంపీ బోయి నపల్లి వినోద్ కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు. మహారాష్ట్ర గవర్నర్ అయిన తరువాత మొదటి సారిగా స్వగ్రామానికి వస్తున్న సందర్భంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థల పరిశీలన చేసినవారిలో వేములవాడ రూరల్ సిఐ మాధవి, ఎస్ఐ రమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు గోపాడి సురేంధర్‌రావు తదితరులు వున్నారు.

'గణేష్ మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దు'

చందుర్తి: గణేష్ మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెడ్‌కానిస్టేబుల్ ఖాజామోహినోద్దిన్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాలను నిర్వహించే నిర్వాహకులతో చందుర్తి పోలీసుస్టేషన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఊరేగింపుకు ముందస్తుగా వాహనాల సమాచారాన్ని అందించాలన్నారు. ఊరేగింపులో ఎలాంటి సౌండ్‌బాక్స్‌లు, సంగీత పరికరాలు డీజేలకు అనుమతి ఉండదన్నారు. ఊరేగింపు కోసం ఉపయోగించే వాహనాల్లో మత్తుపదార్థాలు, మద్యం తీసుకెళ్లడం నిషేదమన్నారు. రాజకీయ ప్రసంగాలకు నినాదాలకు అనుమతులు ఉండవని తెలిపారు. ఆయుధాలు, కత్తులు, కర్రలు వెంట ఉంచుకోరాదన్నారు. ప్రజలను రెచ్చగొట్టె ఉపన్యాసాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

● మార్కెట్ కమిటీ ఛైర్మన్ డప్పుల అశోక్

రుద్రంగి: రైతుల సంక్షేమమే తెలంగాణ ధ్యేయమని మార్కెట్ కమిటీ ఛైర్మన్ డప్పుల అశోక్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పాలకవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గం పలు అంశాలపై చర్చించారు. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ డప్పుల అశోక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా మిషన్‌కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, ప్రాజె క్టులు రీడిజైనింగ్‌తో తెలంగాణలో కోటి ఎకరాల నీరు అందేలా ముఖ్య మంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గట్టు మీనయ్య, పీసీఏస్ ఛైర్మన్ ముసుకు ముకుందర్‌రెడ్డి, డైరెక్టర్లు ఆకుల భూమక్క, కొండ లక్ష్మణ్; ఇస్మాల్, గంగధర్, మోహన్, భూంరెడ్డి, పాల్గొన్నారు.

మండల పరిషత్‌కు చేరుకున్న మట్టి వినాయకులు

బోయినపల్లి: పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు మట్టితో తయారుచేసిన వినాయకులను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయానికి మట్టితో తయారు చేసిన వినాయకులు బుధవారం చేరుకున్నాయి. జిల్లా పరిషత్ నుంచి మండలానికి 200 చిన్న వినాయకులు, మూడు పెద్ద వినాయకులను పంపించారు. ఈ వినాయకులను గురువారం పంపిణీ చేయనున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు కోనుకటి లచ్చిరెడ్డి తెలిపారు.

కూలీ పని కల్పించాలని వినతి

బోయినపల్లి: జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీ పని కల్పించాలని మండలంలోని మానువాడ గ్రామస్థులు బుధవారం ఇజీఏస్ ఏపీవో శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మానువాడ మిడ్ మానేరు డ్యాంలో ముంపు గ్రామం కావడంతో గడిచిన పది సంవత్సరాలుగా గ్రామంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. అయితే మానువాడ గ్రామస్థులకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ అందిస్తూ గ్రామాన్ని యథావిధిగా ఉంచుతామని అధికారులు పేర్కొన్నారు. దీంతో తాము పనిలేక ఖాళీగా ఉన్నామని ఉపాధి హామీలో కూలీ పని కల్పించాల ఏపీవోకు వినతిపత్రం అందజేశారు.

రైతుల కోసమే కోఆపరేటివ్ సంఘాలు

● సొసైటీ భూమిని ఆక్రమిస్తే ఊరుకునేది లేదు: సింగిల్‌విండో ఛైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఏనుగు తిరుపతిరెడ్డి

వేములవాడ టౌన్: రైతుల శ్రేయస్సు కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పని చేస్తున్నాయని వేములవాడ సింగిల్ విండో ఛైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల అభ్యున్నతి కోసం సింగిల్ విండోలు కృషి చేస్తున్నాయని అన్నారు. సంఘం పరిధిలోని రైతులకు ఖరీఫ్ సీజన్‌లో కోటి రూపాయల స్వల్పకాలిక రుణాలను అందించామని అన్నారు. రైతులకు దీర్ఘకాలిక రుణాలు కూడా అందిస్తున్నామని అన్నారు. కొంతమంది వ్యక్తులు సంఘానికి చెందిన భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని అన్నారు. 1960లో సంఘం పేరుపై భూమి రిజిస్ట్రేషన్ చేశారని కావాలని సంఘం భూమి ఆక్రమిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిం చారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేం దుకు మందు బస్తాలు ఎప్పటికప్పుడు అందుబా టులో ఉంచుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్‌లు గుడిసే సదానందం, బింగి మహేష్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నిరసన

రుద్రంగి: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థి పరివార్ ఆధ్వర్యంలో విద్యార్థులు చెవిలో పూవులు పెట్టుకొని బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విద్యార్థి పరివార్ జిల్లా అధ్యక్షు డు పుప్పాల మోహన్, విద్యార్థులు మండల క్రేందంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యా ర్థులు దూర ప్రాంతాలకు వెళుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, రామ్, ప్రభాకర్, శ్రీకాంత్, మనోజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


చెవిలో పూవ్వు పెట్టుకొని నిరసన తెలుపుతున్న విద్యార్థులు

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం: ఎంపీపీ


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చందుర్తి: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమిస్తుందని ఎంపీపీ తిప్పని శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ఆహార మండలి అగ్రిలీడర్ అవార్డును అందుకున్నందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు బుధవారం మండల కేంద్రంలో సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ డప్పుల అశోక్‌తో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు మరాఠి మల్లిక్, నాయకులు గడ్డం గంగధర్, లక్ష్మణ్‌రావు, నాగేష్, లక్ష్మీరాజం, భూంరెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, అంజయ్య, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

కోనరావుపేట: కోనరావుపపేట మండలం నిమ్మపెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కేసుపైన డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ బుధవారం విచారణ చేపట్టారు. నిమ్మపెల్లి చెందిన ఇస్లావత్ సాగర్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన మానుక రాజు కులంపేరుతో దూషించాడని సాగర్ ఫిర్యాదు చేయగా డీఎస్పీ విచారణ చేపట్టారు. నిమ్మపెల్లి గ్రామపంచాయతీలో బాధితులను సాక్షుల ను విచారించారు. ఆయన వెంట ఎస్ఐ రమేష్ ఉన్నారు.

గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేట గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మనానికి సర్పంచ్ బైరగోని పద్మ బుధవారం భూమి పూజ చేశారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ శివలక్ష్మి, ఉపసర్పంచ్ ఊరడి తరుపతి యాదవ్ నాయకులు నందు, రాజేశం తదితరులు ఉన్నారు.

బాధిత రైతుకు చెక్కు అందజేత

చందుర్తి: మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో గడిచిన జూలైలో విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందగా బాధిత రైతుకు సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ చెక్కును అందజేశారు. బుధవారం మండలంలో బాధిత రైతు పేరుక రాములుకు రూ.40వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, నాయకు లు అంజయ్య, గడ్డం గంగధర్, బోప్ప వెంకటి, శ్రీనివాస్, మల్లయ్య, బాల్‌రెడ్డి, భూంరెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు భారీ స్పందన

కోనరావుపేట: మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్సీ కార్పోరేషన్‌కు భారీ స్పందన వచ్చింది. ఎంపీడీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ కార్పొరేషన్‌కు భారీగా లబ్ధిదారులు వచ్చారు. మండల వ్యాప్తంగా 47 యూనిట్లకు ఇంటర్వ్యూలు నిర్వహిం చగా 245 మంది ఎస్సీ కార్పోరేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్‌లు క్రాంతికుమార్, సుమన్ తదిత రులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే ఆసుప్రతి పాలే..

బోయినపల్లి: బోయిన పల్లి నుంచి వేములవాడకు వెళ్లె మార్గమధ్యలో కల్వర్టు ధ్వంసమై పెద్ద గుంతగా మారింది. దిచక్ర వాహన దారులు ఆదమరిచివెళ్లితే ఆసుపత్రి పాలయ్యే దుస్థితి ఉంది. పంచాయతీరాజ్ అధికారులు స్పం దించి గుంతను పూడ్చాలని వాహన దారులు కోరుతున్నారు.


కల్వర్టుపై ఏర్పడిన గుంత

'కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి'

ముస్తాబాద్ : కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని బుధవారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆవునూర్, గూడెం, కొండాపూర్, చిప్పలపెల్లి, మోర్రాయిపల్లె, పోత్గల్, ముస్తాబాద్ పాఠశాలల్లో చేపట్టారు. రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో రవీందర్, ఆనందం, రాంమనోహర్‌రావు, గంగారాం, శ్రీహరి, స్టాలిన్, భాస్కర్‌రెడ్డి, అంజయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

'దాడిచేయడం సమంజసం కాదు'

ఇల్లంతకుంట : మాజీ మంత్రి శ్రీధర్‌బాబుపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడిచేయడం జమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాలపోచయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ సందర్బంగా టీఆర్ఎస్ కార్యకర్తలు రౌడీలులాగా వ్యవహరించారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులపై జరిగిన దాడికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ఎన్నికల విధానంపై అవగాహన

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఎన్నికల విధానంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా విద్యార్థులను నాలుగు విభాగాలుగా విభజించారు. అనంతరం ఓటింగ్ నిర్వహించి హెడ్ బాయ్, హెడ్‌గర్ల్‌ను ఎన్నుకున్నారు. హెడ్ బాయ్‌గా విజయ్‌కుమార్, హెడ్‌గర్ల్‌గా శ్రీచందనలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుకర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు పనులను పరిశీలించిన సెస్ చైర్మన్, వైస్ చైర్మన్



పనులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల టౌన్ : జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పట్టణంలో అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు పనులను బుధవారం సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్‌లు పరిశీలించారు. రోడ్లకు ఇరువైపుల పాత ట్రాన్స్‌ఫార్మర్లను, విద్యుత్ స్తంభాలను సిబ్బంది తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్న పనుల తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

హ్యాండ్‌బాల్‌లో గురుకుల విద్యార్థి రాష్టస్థాయికి ఎంపిక

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్‌లో గల తెలంగాణా రాష్ట్ర గురుకుల పాఠశాలలో చదువుతున్న బి మహేశ్ అనే 7వతరగతి చదువుతున్న విద్యార్థి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు.రామడుగులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్టస్థాయికి ఎంపికయ్యాడు. ఈసందర్భంగా మహేశ్‌ను, ప్రిన్స్‌పాల్ పీఎన్ చారి, పీఈటీ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్లమద్దిలో చెత్తబుట్టల పంపిణీ



కోళ్లమద్దిలో చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

గంభీరావుపేట : మండలంలోని కోళ్లమద్ది గ్రామంలో ప్రజలకు తడి, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇంటికి రెండు చొప్పున 700 వందల చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గతి రేణుక, సెస్ డైరెక్టర్ దేవేందర్‌యాదవ్, నాయకులు నారాయణరావు, రాజు, దేవగౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శిగా కల్యాణ్...

గంభీరావుపేట : గంభీరావుపేట మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా గుండెల్లి కల్యాణ్‌కుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు ప్రశాంత్ నియమకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శిగా కల్యాణ్ కుమార్ నియామకంపై పలువురు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

రుబెల్లా టీకాలను వేయించాలి

● కలెక్టర్ కృష్ణభాస్కర్ ● లయన్స్‌క్లబ్ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : మీజిల్స్, రుబెల్లా నివారణ కోసం చేపట్టిన టీకాలను 9నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాలోపు వారందరికీ వేయించాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. బుధ వారం కలెక్టరేట్‌లో లయన్స్‌క్లబ్ రూపొందించిన మీజిల్స్, రుబెల్లా టీకాల ప్రచార పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుబెల్లా, తట్టు వల్ల ఎంతో మం ది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముందస్తు నివారణ కోసం చేపట్టిన ఎంఆర్ టీకాలను ప్రతిఒక్కరికి అందే విధంగా చూడలన్నారు. లయన్స్‌క్లబ్ సిరిసిల్ల అధ్యక్షురాలు గుగ్గిల్ల శైలాజా మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఎంఆర్ టీకాలల్లో భాగస్వామ్యమైమవుతు రూ. 400 కోట్లు ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మడుపు ప్రమోద, కోశాధికారి ఎల్లెంకి లక్ష్మీ, డైరెక్టర్లు రాజురి మాధవి, పోకల లావణ్య, జిల్లా కో ఆర్డినేటర్ జగన్‌గౌడ్, జోనల్ చైర్మన్ పబ్బ నాగరాజు పాల్గొన్నారు.

ఫీడర్ టాన్స్‌ఫార్మర్ ప్రారంభం

గంభీరావుపేట : మండలంలోని కోళ్ళమద్ది గ్రామంలో అర్బన్ ఫీడర్ ట్రాన్స్‌పార్మర్‌ను సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్ బుధవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల అంచనాలతో నిర్మించిన అర్బన్ ఫీడర్‌ను ఈ సందర్బంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుకరాజు, ఉప సర్పంచ్ రాజనర్సయ్య, నాయకులు నారాయణరావు, సురేందర్, వార్డు సభ్యులు మంజుల, లక్ష్మి, నారాయణ, రమేష్, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవగౌడ్‌లు ఉన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

'తెలంగాణ విద్యావికాస యుగపురుషుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి'

సిరిసిల్ల టౌన్ : తెలంగాణ విద్య వికాసానికి రాజ బహర్‌దుర్ కొత్వాల్ వెంకటరామారెడ్డి ఎంతో కృషి చేశారని ప్రజా వికాస ఉద్యమకారుడిగా గోల్కొండ పత్రిక వ్యవస్థాపనకు నాంది పలికి విద్యాభివృద్ధికి ఎనలేని సేవ చేశారని రెడ్డి ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. వెంకటరామారెడ్డి జయంతి ఉత్సవాలను అసోసియేషన్ నిర్వహించింది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వివిధ రంగాలల్లో ప్రతిభను కనబరిచిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ విఠల్‌రెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పాతూరి మహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భానపురం రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పొన్నాల బాల్‌రెడ్డి, కోశాధికారి సుధాకర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం



గౌరవ వందనం చేస్తున్న విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట: చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించి విజయపథం వైపు వెళ్లానని జడ్పీటీసీ తోట ఆగయ్య కోరారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు నిర్వహించగా వాటిని జడ్పీటీసీ ప్రారంభించారు. తొమ్మిది గ్రామాల నుంచి 36పాఠశాలలకు చెందిన 250మంది బాలబాలికలు వివిధ క్రీడల్లో పాల్గొనుటకు హాజరయ్యారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అద్లెటిక్స్‌లలో అండర్ 14, అండర్ 17లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీ ఫౌండేషన్ సంస్థ రూ 15 వేలు విలువచేసే క్రీడా పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల మంజులామల్లారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుభాష్, ఎస్సై శ్రీనివాస్, ఎంఈవో రాజయ్య, మాజీ ఎంపీపీ మోహన్, ఎంపీటీసీ ఉమారమేశ్, భారతీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, ఉపసర్పంచ్ బాలయ్య, ఎస్ఎంసీ చైర్మన్ జాగీరు పర్శరాములు, హెచ్ఎం సుదర్శన్, పేటా అధ్యక్షుడు దేవత ప్రభాకర్, గొట్టె అంజయ్య, రవీందర్‌రావు, స్వామిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు మా అంతిమలక్ష్యం

ఇల్లంతకుంట : సీపీఎస్ విధానం రద్దే అంతిమ లక్ష్యంగా ఉద్యమిస్తామని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా హరికృష్ణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షా 20వేల మందికి నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. గ్రాట్యుటీ, హెల్త్‌కార్డు వంటి సౌకర్యాలు లేకపోవడం విచారకరం అన్నారు. సీపీఎస్ విధానం పూర్తిగా లోపభూయిష్టంగా ఉందన్నారు. వచ్చేనెల 1న హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ అధ్యక్షుడు రామంచ రవీందర్, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కందుకూరి దయానంద్, బీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పొత్తూరి దేవదాస్, కొండికొప్పుల రవి, డీటీఎఫ్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పీఆర్టీయూ ప్రధానకార్యదర్శి సందీప్‌రెడ్డి, టీటీఎఫ్ అధ్యక్షుడు రామలింగారెడ్డి, మధు, లక్ష్మన్, రాము తదితరులు పాల్గొన్నారు.

హరితమిత్ర అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం



సర్పంచ్ దేవయ్యను సత్కరిస్తున్న చక్రధర్‌రెడ్డి తదితరులు

ముస్తాబాద్ : మండలంలోని చిప్పలపెల్లి గ్రామ సర్పంచ్ గాడిచర్ల దేవయ్య హరితమిత్ర అవార్డు పొందిన సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ కనమేని చక్రధర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, ఏఎంసీ చైర్మన్ బత్తుల అంజయ్య, జడ్పీ కోఆప్షన్ మెంబర్ సర్వర్‌పాషా తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు. చిప్పలపెల్లి హరితహారంతో పాటు ఉత్తమ గ్రామపంచాయతీగా జిల్లాలో ఎంపిక కావడంతో దేవయ్యను అభినందించారు. సర్పంచ్ కృషి, గ్రామస్థుల భాగస్వామ్యంతో అన్నిరంగాల్లో చిప్పలపెల్లి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. చిప్పలపెల్లిని అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట రాజిరెడ్డి, చెవుల మల్లేశ్, మెంగని మనోహర్, సురేందర్‌రావు, వెంకటస్వామి, ఆగంరెడ్డి, నాంపెల్లి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు మానేరు వరప్రదాయిని...

● జడ్పీటీసీ జనగామ శరత్‌రావు



మట్లాడుతున్న జడ్పీటీసీ శరత్‌రావు

ముస్తాబాద్ : మానేరు ప్రాజెక్టు ఇక్కడి ప్రాంతానికి వరప్రదాయిని అని నిండితే ఇక్కడి ప్రాంతం సశ్యాశ్యామలం అవుతుందని ముస్తాబాద్ మండల జడ్పీటీసీ జనగామ శరత్‌రావు పేర్కొన్నారు. బుధవారం జడ్పీటీసీ కార్యలయంలో శరత్‌రావు మాట్లాడుతూ మానేరు ప్రాజెక్టు కళాకళలాడాలంటే నియోజక వర్గ రైతులు, ప్రజలు తమ అభిప్రాయాన్ని మానేరు ప్రాజెక్టు వద్ద ఈనెల 26వతేదీన నిర్వహించే కార్యక్రమానికి వచ్చి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము బాలయ్య, ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, ఏఎంసీ ఛైర్మన్ బత్తుల అంజయ్య, విండో డైరెక్టర్‌లు చక్రధర్‌రెడ్డి, బాపురావు, సర్పంచ్‌లు ద్యావతి పండరి, మండల కోఆప్షన్ మెంబర్ అన్వర్‌పాషా, మాజీ ఎంపీపీ కల్వకుంట్ల గోపాల్‌రావు, జెల్ల రాజు, బాలపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడెక్కుతున్న రాజకీయం

- అధికార పార్టీని ఇరుకున పెడుతున్న విపక్షాలు
- రాష్ట్రపతి చెంతకు చేరిన నేరెళ్ల ఘటన
- ఉద్రిక్తమవుతున్న కాళేశ్వరం ప్రజాభిప్రాయ సేకరణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.అధికార టీఆర్ఎస్ పార్టీపై విపక్షాలన్నీ ముప్పేట దాడులు ప్రారంభించాయి. ఒకవైపు నేరెళ్ల ఘటనను జాతీయ స్థాయికి తీసుకవెళ్తూ మానవ హక్కుల ఉల్లంఘన ఉచ్చులో బిగించడానికి ప్రయత్నిస్తూ మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ నేపథ్యంలో భూనిర్వాసితుల సమస్యలను లేవనెత్తుతూ కోర్టుల్లో కేసులు వేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి.

● రాష్ట్రపతి దృష్టికి నేరెళ్ల ఘటన

నేరెళ్ల ఘటనలో ఎస్ఐని సస్పెండ్ చేసి సమస్యను సద్దుమణిగేలా చూద్దామని ప్రభుత్వం అనుకున్నా విపక్షాలు మాత్రం దానిని ఇప్పుడప్పుడే వదిలిపెట్టే సూచనలు కనిపించడం లేదు. ఇసుక మాఫియా ఆగడాలను అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిని లారీల దహనం కేసులో ఇరికించి పోలీసులచే థర్డ్ డిగ్రీ ప్రయోగం చేయించారని దీని వెనకాల టీఆర్ఎస్ నాయకులు, సీఎంవోలో ఉన్న వారు ఉన్నారని విపక్షాలు ఆరోపించాయి. ఇదే ఆరోపణలను గవర్నర్ దృష్టికి కూడా తీసుకవెళ్లాయి. అక్కడితో ఆగకుండా బుధవారం ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌కు ఫిర్యాదు చేశారు. సీపీఐ నేతలు డిరాజా, చాడ వెంకట్‌రెడ్డి, అజీజ్ పాషా, జేఏసీ నేతలు కోదండరాం, గోపాల్‌శర్మ, అంబటి శ్రీను,తెలంగాణ విద్యావంతుల వేదిక నేతలు గురిజాల రవీందర్, టీడీపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎల్‌రమణ, పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సంపత్, గూడూరు నారాయణరెడ్డి రాష్ట్రపతిని కలిసి నేరెళ్ల ఘటనను ఆయన దృష్టికి తీసుకపోవడంతోపాటు తెలంగాణలో ప్రజల హక్కులకు భంగం కలుగుతున్నాయని ఫిర్యాదు చేశారు.

● కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేక'రణం'

మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా, వారికి పరిహారం చెల్లించకుండానే నిర్మాణ పనులు చేపట్టారని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, ప్రభావిత ప్రాంతంలో కాకుండా ప్రజలకు దూరంగా ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ వాటిని అడ్డుకుంటున్నాయి. కరీంనగర్‌లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేయడంతోపాటు భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాకే ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ఇవే అంశాలపై కాంగ్రెస్ నేతలు ప్రజాభిప్రాయ సేకరణ సభకు వెళ్లిన సమయంలోకాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకొనిలాఠీచార్జికి దారితీసింది. దీంతో కాంగ్రెస్ జిల్లావ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనాలకు పిలుపునిచ్చింది. బీజేపీ కూడా వివిధ అంశాలపై జిల్లాలో ఉద్యమ కార్యక్రమాలను నిర్వహిస్తూ భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటున్నది.సీపీఐ, సీపీఎం పార్టీలు ఇప్పటికే పలు ఆందోళనలు నిర్వహించాయి.

● పొన్నం దీక్షతో కాంగ్రెస్‌లో హుషారు

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఆ పార్టీకి మంచి మైలేజి ఇవ్వడంతోపాటు ఆ సమస్యను సజీవంగా ఉంచి పోరాట అంశంగా మలుచుకోవడానికి మార్గం వేసింది. విపక్షాలన్నింటి ఆందోళనలతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నేపథ్యంలో అధికార టీఆర్ఎస్ పార్టీ విపక్షాల ఆరోపణలను, ఆందోళనలను తిప్పికొట్టడానికి ఏం కార్యక్రమం చేపట్టనున్నదోనని చర్చ జరుగుతున్నది.

విద్యుత్ స్థంభానికి బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

ఓదెల: మండలంలోని గూడెం, గుంపుల శివారులోని డీ-86కెనాల్‌పై ఉన్న విద్యుత్ స్థంభాన్ని ద్విచక్ర వాహనం ఢీకొని బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన సుంచు సంపత్, మోత్కూరి రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రగాయాలయ్యాయి.గుంపుల వైపునుంచి కాల్వశ్రీరాంపూర్ వైపు వెలుతుండగా ఈప్రమాదం జరిగింది. ఇందులో సంపత్ తలకు తీవ్రగాయాలు, రమేష్‌కు పాక్షికగాయాలు కాగా పెద్దపల్లి ప్రభుత్వఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

కోల్‌సిటీ: గోదావరిఖని కళ్యాణ్‌నగర్ ఊర్వశి థియేటర్ సమీపంలో బుధవారం రాత్రి మోటార్ సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఎల్కలపల్లికి చెందిన మూర్తి అనే యువకునికి తలకు, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. అడ్డగుంటపల్లి నుంచి ఊర్వశిథియేటర్ వైపు కట్టెల లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్(ఏపీ 01 ఎల్ 1405) ఎల్కలపల్లి వైపు వెళుతున్న బైక్(టీఎస్ 01 ఈఎఫ్ 6878)ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న మూర్తికి గాయాలు కాగా స్థానికులు 108ద్వారా ఆసుపత్రికి తరలించారు.

జగిత్యాలలో చీటీల వ్యాపారి మోసం

- రూ.కోటితో ఉడాయింపు
- లబోదిబోమంటున్న బాధితులు



చెక్కులు, ప్రామిసరీ నోట్లు చూపిస్తున్న బాధితులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల పట్టణానికి వ్యాపారి రూ.కోటికి టోకరా వేశాడు. వస్త్ర వ్యాపారం చేసే అతను పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం చేస్తూ పలువురి నుంచి డబ్బులు తీసుకుని రాత్రికి రాత్రే ఉడాయించాడు. బాధితులు బుధవారం పోలీసులను ఆశ్రయిం చారు. జగిత్యాల పట్టణానికి చెందిన జిల్లా రాకేష్ ఎల్‌జీ రాంలాడ్జి సమీపంలో భవాని సెల క్షన్స్ నిర్వహిస్తూ ఉంటాడు. దీనికి తోడు పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం నిర్వహిస్తాడు. రూ.50 వేల నుంచి రూ.5 లక్షల మేరకు ప్రైవేట్ చీటీలు నడుపుతుంటాడు. పట్టణంలోని చాలామంది ఆయనకు ఖాతాదారులుగా చేరారు.రెండు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున చీటీల పేరిట డబ్బులు తీసుకోగా, చీటీల కాలం పూర్తయినా రేపు, మాపు అంటూ దాటవేశాడు. దాదాపు రూ.60 లక్షలు చీటీల రూపంలోనే తీసుకోగా, మరో రూ.40 లక్షలు వివిధ వ్యక్తుల వద్ద అప్పుగా తీసుకున్నట్లు తేలింది.దాదాపు రూ.కోటితో రాకేష్ రెండు, మూడు రోజుల క్రితమే పారిపోయాడు. బట్టల షాపు తీయక పోవడంతో అను మానంతో ఇంటికి వెళ్లగా, ఇల్లు ఖాళీ చేసినట్లు తెలియడంతో బాధితులు లబోదిబోమంటున్నాడు. ప్రామిసరీ నోట్లు, చెక్కులు ఇచ్చిన రాకేష్ పారిపోతాడనుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.గత్యంతరం లేక బాధితులు జగిత్యాల టౌన్ పోలీసులకు ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేపట్టారు.

హైదరాబాద్ పోలీసుల అదుపులో 'ఖని' యువకుడు

కోల్‌సిటీ: గోదావరిఖని అశోక్‌నగర్‌కు చెందిన అబ్దుల్ పాషా అలియాస్ సోనును రెండు రోజుల క్రితం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నట్టు సమాచారం. కొంతకాలంగా ఒక మహిళను వేధించిన కేసులో నిందితునిగా ఉన్న సోనును పోలీసులు తీసుకెళ్లారు. సోనును అదుపులోకి తీసుకున్న విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

'ఖని'లో గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్టు

కోల్‌సిటీ: గోదావరిఖనిలో గంజాయి అమ్ముతున్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బందం శివను బుధవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.30వేల విలువచేసే మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ చెప్పారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల రాజీవ్‌నగర్‌కు చెందిన శివ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోక పోవడం, డబ్బుల సంపాదించడం కోసం గంజాయి అమ్మడానికి అలవాటు పడ్డాడన్నారు. వ రంగల్‌కు వెళ్లి అక్కడ ఒకవ్యక్తి వద్ద రూ.4వేలకు కిలో



శివ అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీఐ గజ్జి కృష్ణ

గంజాయి తీసుకువచ్చి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లను వంద రూపాయల చొప్పున విక్రయించే వాడు. వాటిని మంచిర్యాల, గోదావరిఖనిలో యువకులకు అమ్ముతూ గంగానగర్ వద్ద శివ అనుమానస్పదంగా తిరుగుతుండగా పోలీసులు రమేష్‌బాబు పట్టుకుని బ్యాగ్‌ను తనిఖీ చేశారు. బ్యాగ్‌లో మూ డు కిలోల గంజాయి ఉందని, శివను విచారించగా వరంగల్ నుంచి గంజాయి ఇక్కడ విక్రయిస్తున్నట్టు చెప్పాడని సీఐ తెలిపారు.నిందితుడు శివను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐ రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ రా ములు గౌడ్, సదానందం, ఏలియా పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్య

సారంగాపూర్ : క్రిమిసంహారక సేవించి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గణేష్‌పల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోతారం గ్రామంలో గల గణేష్‌పల్లిలో గోగుల పెద్దలస్మయ్య(70) అనే వృద్ధునికి కొన్ని సంవత్స రాలుగా కడుపునొప్పి, మోకాళ్ల నొప్పులతో బాధపడుతుండేవాడు. దీంతో మనస్థాపం చెంది లస్మయ్య మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద పంటలకు ఉపయోగించే క్రిమిసంహారక మందు సేవించగా ఇంట్లో వారు గమనించి వెంటనే వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఇతనికి భార్య ఎంకవ్వ, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కొడిమ్యాలలో ఒకరు...



మృతి చెందిన అంజిరెడ్డి

కొడిమ్యాల : మండలంలోని తిప్పయ్యపల్లి గుర్రాల గుట్టల్లో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపెల్లికి చెందిన కదిరె అంజిరెడ్డి(64) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య కథనం మేరకు... అంజిరెడ్డి కొన్నేళ్ళుగా అనారోగ్యం గురై వ్యాధి నయం కాకపోవటంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని స్నేహితునికి చెప్పడంతో కుటుంబ సభ్యులు అంజిరెడ్డి కోసం వెతకటం ప్రారంభించారు. వారంతా వెదుకుతుండగా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గుర్రాల గుట్ట వద్ద శవమై కనిపించాడు. సమాచార మందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుని భార్య వినోద పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

ఒంటరితనం భరించలేక ఒకరు...

రాయికల్: ఒంటరితనం భరించలేక మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన అమరగొండ గంగరాజం(48)ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివకృష్ణ బుధవారం తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గంగరాజం భార్య సంవత్స రం క్రితం చనిపోగా ఉన్న ఒక్కగానొక్క కొడుకు బాసర త్రిపుల్‌ఐటీలో చదువుతున్నాడు. గంగరాజంకు రెండు సంవత్సరాల క్రితం విద్యుత్‌షాక్‌తో కుడిచేయి పూర్తిగా తొలగించారు. అవిటిగా మారిన తనకు బాగోగులు చూసేవారు ఎవరూ లేక ఒంటరితనం భరించలేక జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుని తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

మానకొండూర్‌లో చోరీ

మానకొండూర్ : మానకొండూర్‌లోని ఓఇంట్లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మానకొండూర్‌కు చెందిన చాంద్‌పాషా అనే వ్యక్తి రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో వేరే గ్రామానికి వెళ్లారు. బుధవారం ఇంటికి వచ్చి చూడగా తలుపు పగులకొట్టి ఉండడంతో ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడమే కాకుండా వెండి పట్టీలు, నగదు అపహరించుకుపోయారని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించి బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో ఒకరికి జైలుశిక్ష

సిరిసిల్ల రూరల్ : యువతిని అత్యాచారం చేసిన కేసులో అల్లెపు రాజు అనే వ్యక్తికి కరీంనగర్ ప్యామిలీ కోర్టు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జడ్జి బుధవారం తీర్పునిచ్చారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అల్లెపురాజు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన యువతిపై 2009లో అత్యాచారం చేశాడు. ఈ కేసుపై 2012లో సిరిసిల్ల సబ్‌కోర్టు జడ్జి విచారించి ఏడు సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధించారు. రాజు ఈ కేసులో జిల్లా కోర్టును ఆశ్రయించాడు. ప్యామిలీకోర్టులో బుధవారం జడ్జి విచారించి 2012లో విధించిన శిక్షనే తిరిగి ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన నాగరాజు

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి నాగరాజు (25) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం నాగరాజు వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. డ్యూటీలో భాగంగా తన బైక్‌పై వెళ్తుండగా కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ వద్ద ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి మృతి వార్త తెలియడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ రసాభాస

● టీఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహి ● పోలీసుల లాఠీచార్జి, పలువురికి గాయాలు ● బైఠాయించిన శ్రీధర్‌బాబు, అరెస్టు చేసిన పోలీసులు ● సభా ప్రాంగణం నుంచి వాకౌట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు, పలువురు నిర్వాసితులు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: రాష్ట్రంలో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల పర్యావరణ ప్రభావంపై పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది.

● వేదికపై బైఠాయించిన భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు..

పెద్దపల్లి శివారులోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై పర్యావరణ ప్రభావం గురించి జిల్లా కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి కేంద్ర పర్యావరణ మండలి అధికారుల బృందం బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. మొదట పలువురు అధికార పార్టీకి చెందిన వారు మాట్లాడగా, ఆ తర్వాత ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం తరపున ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని ప్రాంతంలో ప్రాజెక్టులు జరుగుతున్నాయని, నిర్వాసితులంతా అక్కడే ఉంటే ఇక్కడ ఎందుకు అభిప్రాయ సేకరణ చేపట్టారని ప్రశ్నించారు. మంథనిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలంటూ వేదికపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇందులో రైతులు ఎంత మంది ఉన్నారో చేతులెత్తాలని కోరగా కొంత మంది మాత్రమే చేతులెత్తారు.

● పరస్పర నినాదాలు..

అదే సమయంలో మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు సభా ప్రాంగణంలోకి అడుగు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆ వెంటనే టీఆర్ఎస్ కార్యకర్తలు శ్రీధర్‌బాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో వివాదం ముదిరింది. హాల్లో ఉన్న కుర్చీలు తీసి ఒకరిపైనొకరు విసురుకున్నారు. పరిస్థితి అదుపు తప్పి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు లాఠీ చార్జికి దిగి, ఇరువర్గాలను చెదరగొట్టారు. అలాగే భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్‌ను చితక బాదారు. ఈ క్రమంలో పలువురి గాయాలయ్యాయి. ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ మంత్రి డి శ్రీధర్‌బాబు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. లాఠీ చార్జికి నిరసనగా సభా ప్రాంగణం ఎదుట శ్రీధర్‌బాబు బైఠాయించి ఆందోళనకు దిగడంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పలువురు భూ నిర్వాసితులు సభ నుంచి వాకౌట్ చేసి పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతులను ఎంపీ, ఎమ్మెల్యేలు వారి అనుచరులను ఉసిగొల్పి కొట్టించారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు వస్తే ప్రభుత్వం ప్రజల గొంతు నొక్కుతున్నదని, రైతులు తమ గోడును వినిపించేందుకు వస్తే అరెస్టు చేశారన్నారు.



కాంగ్రెస్ నాయకులను లాక్కెళ్తున్న పోలీసులు

● కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందే..

- ప్రజాప్రతినిధులు, ప్రజలు

తెలంగాణ ప్రాంతానికి జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని ప్రజాప్రతినిధులు, పలువురు ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. బుధవారం పెద్దపల్లిలో ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణ ప్రభావంపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఎంపీ బాల్క సుమన్, పెద్దపల్లి, మంథని ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మదూకర్, ఎమ్మెల్సీ టి భానుప్రసాద రావు, ఐడీసీచైర్మన్ ఈద శంకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ సందనవేన సునీతతో పాటు అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు మాట్లాడారు. ఇందులో ఇద్దరు మినహా 23 మంది కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ భూములను సస్యశ్యామలం చేయాల్సిందేనన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని కోటి ఎకరాల మాగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులకు రీ డిజైన్ చేశారన్నారు. కాళేశ్వరం ప్రా జెక్టు నిర్మాణానికి 95 శాతం మంది ప్రజల మద్దతు ఉంటుందని, ఆ ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని అన్నారు. సీపీఐ నేత గుండా మల్లేష్ మాట్లాడుతూ తాము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, అభివృద్ధి కాముకులమే తప్ప నిరోధకులం కామని అన్నారు. ప్రాజెక్టు భూ నిర్వాసితులకు అన్ని రకాల ప్యాకేజీలు అందజేయాలని, చేతి వృత్తుల వారికి ప్యాకేజీ ఇవ్వాలన్నారు. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టుల గురించి చర్చించాలని సూచించారు. భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భూ నిర్వాసితులు ఎక్కువగా ఉన్న మంథనిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని, ఇక్కడ చేస్తే ఎవరు వస్తారని ప్రశ్నించారు. తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు 82 మంది పేర్లు నమోదు చేసుకోగా, 25 మంది మా త్రమే మాట్లాడారు. సభా ప్రాంగణంలో ఎవరూ లేక పోవడంతో అభిప్రాయ సేకరణను ముగిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ ప్రకటించారు.

● ప్రాజెక్టుకు అనుకూలంగా మెజార్టీ ప్రజల అభిప్రాయాలు..

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణంపై తమ అభిప్రాయాలను వెల్లడించిన 25 మందిలో 23 మంది ప్రాజెక్టు నిర్మించాల్సిందేనని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఒక్కరు మాత్రం ప్రాజెక్టు నిర్మాణం మంథనిలో జరిగితే ఇక్కడ ఎందుకు సభ నిర్వహించారని ప్రశ్నించారని, ఈ ప్రాజెక్టులో జిల్లాలో 5 మండలాల్లోని 9 ప్రాంతాలకు చెందిన వారి భూములు పోతున్నాయని, ఇక్కడైతే అందరికి అనువుగా ఉంటుందని కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మరొకరు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలనగా, అది పర్యావరణానికి సంబంధం లేనిదిగా పరిగణిస్తున్నామని తెలిపారు. నివేదిక తయారు చేసి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో పర్యా వరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధక సంస్థ కో ఆర్డినేటర్ రామకృష్ణ, కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ నల్లా వెంకటేశ్వ ర్లు, పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు పడాల అశోక్ కుమా ర్, బైరం పద్మయ్య, నీటి పారుదల శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్‌లపై కాంగ్రెస్ అభాండాలు

● కేసులు వేసిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దే ● పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బాల్క సుమన్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ప్రాజెక్ట్‌ల నిర్మాణం పూర్తయితే తెలంగాణలో పుట్టగతులు ఉండవనే భయంతోనే కాంగ్రెస్, టీఆర్ఎస్‌పై లేనిపోని అభాండాలు మోపుతోందని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ విమర్శించారు. జగిత్యాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని ప్రాజెక్ట్‌లు నిర్మించి రైతులకు సాగునీరు అందించడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, గుండ పోచమ్మ, మల్లన్నసాగర్, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్ట్‌లతో 18.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు, నిజాంసాగర్, సిం గూరు, కృష్ణా, జూరాల, శ్రీశైలం, నాగార్జు నసాగర్ ప్రాజెక్ట్‌లతో 36 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందే అవకాశముందని తెలిపారు. అలాంటి ప్రాజెక్ట్‌లను అడ్డుకునేందుకు కాంగ్రెస్ ఇప్పటివరకు 196 కేసులు వేసిందని ఆరోపించారు. పెద్దపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుంటే కాంగ్రెస్ వ్యవహరించిన తీరు చూస్తుంటే ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకమని అర్థమవుతోందన్నారు.

యాదాద్రి, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి టీఆర్ఎస్ బల ప్రదర్శన వేదికగా మారిందనడం దారుణమన్నారు. ప్రజాభిప్రాయాలు తీసుకొని పక్కా ప్రణాళికతో జిల్లా కలెక్టర్‌లు వ్యవహరిస్తున్నారని వివరించారు. బలవంతంగా ఒప్పంద పత్రాలు తీసుకుంటున్నారని, నష్ట పరిహారం తగ్గించాలని, భూసేకరణ బలవంతంగా చేస్తున్నారంటూ జీవన్‌రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లకు అంచనాలు పెంచడం తమ సంస్కృతి కాదని, వైఎస్ హయాంలో జల యజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చితే కాగ్ అక్షింతలు వేసిందని ఎద్దేవా చేశారు.

ఇలాగే ప్రవర్తిస్తే కాంగ్రెస్‌కు భవిష్యత్తులో పుట్టగతులుండవ న్నారు. ప్రాజెక్ట్‌లకు అడ్డుపడితే రైతులే కర్రు కాల్చి వాత పెడుతారని హెచ్చరించారు. సీఎం ముందు చూపుతో ప్రాజెక్ట్‌లు, రిజర్వాయర్‌లు, పంపుహౌజ్‌ల నిర్మాణాలు చేపడుతూ చివరి ఆయకట్టుకు నీరందించడానికి కృషి చేస్తున్నార ని తెలిపారు. సమావేశంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సంజయ్ కుమార్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, విండో చైర్మన్ బాదినేని రాజేందర్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్, గోస్కుల జలంధర్, దావ సురేష్, గంగారెడ్డి, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మెగా ప్లాంటేషన్‌కు సర్వం సిద్ధం

• నేడు జిల్లావ్యాప్తంగా 10 లక్షల మొక్కలు నాటే లక్ష్యం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా గురువారం కలెక్టర్ కృష్ణభాస్కర్ సూచనల మేరకు జిల్లావ్యాప్తంగా ఒకే రోజు 10 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా సిరిసిల్ల అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఉపాధిహామీ పథకం ద్వారా 9 లక్షలు, ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా లక్ష మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే వివిధ గ్రామాలకు మొక్కలను సరఫరా చేశారు. పది లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, డీఆర్‌డీవో రవీందర్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

'హరిత లక్ష్యాన్ని చేరుకోవాలి'

• టార్గెట్ 80 లక్షలు.. • ఇప్పటికే 50లక్షలు నాటాం •అడిషనల్ డీఆర్‌డీవో



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీఓ మదన్‌మోహన్

తంగళ్లపల్లి: విరివిగా మొక్కలు నాటి హరిత లక్ష్యాన్ని చేరుకోవాలని అడిషనల్ డీఆర్‌డీఓ మదన్‌మోహన్ పిలుపు నిచ్చారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ జుపల్లి శ్రీలత శ్రీనాథ్‌రావుల అధ్యక్షతన మండలస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 80 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటికే 50 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాలకు 12.40 లక్షల మొక్కల టార్గెట్‌ను సెప్టెంబర్ 15వ తేది వరకు పూర్తి చేయాలన్నారు. అలాగే ఇంకుడు గుంతల నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఈఓపీఆర్‌డీ రవీందర్, ఎక్సైజ్ ఏస్ఐ నరేష్‌రెడ్డి, ఈజీఏస్ ప్రతినిధులు నాగరాజు, రాజనర్సుతో పాటు ప్రజాప్రతినిధులు గొల్లపల్లి బాలగౌడ్, పోచవేణి గంగయ్య, ఏసురెడ్డి రాంరెడ్డి, పొన్నం మంజుల లక్ష్మణ్, సిరిసిల్ల జ్యోతి పర్శరాములు, ఆదిపెల్లి లక్ష్మి దేవగౌడ్, సరిదేన సత్యకుమార్‌రావు, పొన్నం నాగరాణి చందు, మంత్రి కళ్యాణి శ్రీవర్ధన్, నన్నపరాజు జయ, పీల్డ్ అసిస్టెంట్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

'ఉత్తమ' అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్ : సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో అందించే ఉత్తమ అవార్డుల కోసం జిల్లాలోని ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15 సంవత్సరాల అనుభవం అర్హత గల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈనెల 28లోగా పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఆయా మండల విద్యాధికారులకు అందజేయాలని సూచించారు.

సబ్సిడీ గొర్రెల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



దుమాలలో పరిశీలిస్తున్న ఏడీ

ఎల్లారెడ్డి పేట : రాష్ట్ర ప్రభుత్వం గొల్లకుర్మలకు ఇచ్చిన సబ్సిడీ గొర్రెల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పశువైద్య శాఖ ఏడీ టీఎస్ రమణమూర్తి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో 85 గొర్రెల యూనిట్లను ఆయన సందర్శించి వాటి ఆరోగ్య స్థితిగతులపై పరిశీలించారు. రెండు రోజుల్లో గొర్రెలకు టీకాలు, వ్యాక్సిన్ అందిస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని వినియోగించుకుంటూ గొల్లకుర్మలు వాటిని సంరక్షించి జీవనోపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బాలకిషన్‌గౌడ్, పశువైద్యాధికారి రేణుక, యాదవ సంఘం ప్రతినిధులు శ్రీశైలం, మానుక కుమార్ తదితులు ఉన్నారు.

జిల్లా స్థాయి కళాశాలల కబడ్డీ పోటీలకు విశేష స్పందన

• కరీంనగర్, సిరిసిల్ల నుంచి 50 జట్ల హాజరు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల అండర్-19 ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలకు విశేష స్పందన లభించింది. బుధవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలకు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి 34 బాలుర, 16 బాలికల జట్లు హాజరయ్యాయి. ఉదయం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె రవీందర్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలన్నారు. అనంతరం బాల బాలికలకు వేరు వేరుగా కబడ్డీ పోటీలను నిర్వహించారు. జిల్లా కళాశాల క్రీడాసమాఖ్య కార్యదర్శి నాగేశ్వర్‌రావుతోపాటు పీడీలు వెంకట్‌రెడ్డి, స్వరూప, ఎం నారాయణ, మోడల్ పాఠశాలల పీడీలు పాల్గొన్నారు.

'గణపతి'పై జీఎస్టీ భారం

• 20 శాతం పెరిగిన విగ్రహాల ధరలు
• ముడిసరుకులపై పన్నుపోటుతో తప్పని భారం



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయకులు, విగ్రహానికి రంగులు అద్దుతున్న కళాకారులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : విఘ్నాలు తొలగించే లంబోదరుడి స్వాగతానికి ప్రజలు సిద్ధమయ్యారు. చవితి వేడుకలకు మరోరోజు మాత్రమే మిగిలి ఉండడంతో వినాయక నవరాత్రి వేడుకలు నిర్వహించడానికి ఉత్సవ కమిటీలు, యువకులు ఏర్పాట్లల్లో మునిగిపోయారు. వ్యాపారులు భారీ విగ్రహాలను అమ్మకాలకు తీసుకువచ్చారు. కానీ ఈసారి ఆదిదేవుడికి తొలి పూజతో పాటే జీఎస్టీ భారం మోయక తప్పడం లేదు. జీఎస్టీ వల్ల ముడి సరుకులు ధరలు పెరగడంతో వినాయక విగ్రహాల తయారీదారులు ధరలను పెంచారు. మరోవైపు రవాణా చార్జీలు కూడా పెరగడంతో వినాయక విగ్రహాల ధరలు ఈసారి కూడా ఉత్సవ నిర్వాహకులకు భారంగా మారాయి. దీంతో భారీ విగ్రహాలను కొనుగోలు చేయాలనుకున్న వారు సైతం ధరాభారంతో చిన్న విగ్రహాల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు.

వ్యాపారులు మహారాష్ట్ర, హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల నుంచి వివిధ రకాల విగ్రహాలను తీసుకవచ్చి అమ్మకాలను సాగిస్తున్నారు. ఈసారి ధరలు పెరగడంతో వ్యాపారులు అప్పులు చేసి భారీ సంఖ్యలోను విగ్రహాలను తెచ్చారు. మరికొందరు మూడు నెలల క్రితం నుంచే రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కళాకారులను రప్పించి స్వయంగా విగ్రహాలను తయారు చేయించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే వినాయక విగ్రహాలకు జీఎస్టీతో ముడిసరుకుల ధరలు పెరగడంతో తయారీ దారులకు భారంగా మారింది. గతంలో పీవోపీ 40 కేజీల బస్తా రూ 500 ఉంటే జీఎస్టీతో రూ 650కి పెరిగింది. దీనికితోడు వినాయకులకు వేసే రసాయన రంగులు కూడా పెరిగాయి. దీంతో ఈసారి విగ్రహాల ధరలపై 20శాతం అదనపు భారం పడింది. గతంలో రూ 10 వేలకు విక్రయించే విగ్రహం ఈ సారి 15 వేలకు కూడా అమ్మకాలు సాగిస్తున్నారు.

భారీ విగ్రహాలను కొనుగోలు చేయాలని విక్రయదారులు ఆసక్తి చూపిస్తున్నారు. ధరలు పెరగడంతో కొంతమంది వెనకడుగు వేస్తున్నారు. దీంతో సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో అమ్మకాలకు తెచ్చిన విగ్రహాలు మిగిలిపోతాయేమో నని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

ధరలు పెరిగాయి..
- బింగి ఇజ్జగిరి వ్యాపారి



వినాయక విగ్రహాలు గతంలో కంటే ధరలు పెరిగాయి. సిరిసిల్ల, కోరుట్ల ప్రాంతాల్లో తయారు చేసిన విగ్రహాల ధరలు కొంత తక్కువగా ఉన్నాయి. మహారాష్ట్రలోని నాందేడ్ ఇతర ప్రాంతాల నుండి తెచ్చే విగ్రహాలు రవాణా చార్జీలతో కలిపితే మరింత ఎక్కువగా ఉన్నాయి.

జీఎస్టీతో ధరలు పెరిగాయి..
- ఎనగందుల రమేష్



జీఎస్టీతో ముడిసరుకులు పెరగడం వల్ల గతం కంటే రూ. 3 నుంచి రూ. 5 వేల వరకు విగ్రహంపై అదనపు ధర పెరిగింది. కొనుగోలుదారులు తక్కువ ధరలకు విగ్రహాలను అడుగుతున్నారు. జీఎస్టీ వల్ల విగ్రహ తయారీపై భారం పడటం, రవాణా చార్జీలు కూడా పెరిగాయి.

ఇసుక రీచ్‌లను బంద్ చేయాలని పాదయాత్ర

• నర్మాల నుంచి సిరిసిల్ల వరకు చేయాలని అఖిలపక్షం నిర్ణయం



సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షం పార్టీల నాయకులు

సిరిసిల్ల టౌన్ : జిల్లాలోని మానేరు పరివాహక ప్రాంతాల్లో గల వనరులను మనమే కాపాడుకుందామని అఖిలపక్షం పార్టీల నాయకులు అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిరక్షణ సమితి కార్యాలయంలో అఖిలపక్షం పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. జిల్లాలోని వనరులు, ఇసుక రీచ్‌లు ప్రభుత్వ తీరుతో పాటు పలు అంశాలపై నాయకులు చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వనరుల దోపిడీకి వ్యతిరేకంగా అఖిలపక్షపార్టీలు ఐక్యంగా పోరాడతాయని అన్నారు. మానేరువాగులోని ఇసుక రీచ్‌లను బంద్ చేయాలని గతంలోనే ప్రభుత్వాన్ని కోరుతూ వినతిపత్రం కూడా ఇచ్చామని.. అయినా ఇప్పటి వరకు కూడా ఇసుక రీచ్‌లను బంద్ చేయించలేదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామప్రజలు, రైతులు భూగర్భ జాలలు అడుగంటుకపోతున్నాయని నీళ్ల లేక పంటులు ఎండిపోయే స్థితికి వస్తున్నాయని ఇసుకను బంద్ చేయించారని అన్నారు. జిల్లాలోని మన వనరులను మనమే కాపాడుకోవాలని ఈ నెల 30 వరకు ఇసుక రీచ్‌లను బంద్ చేయించకపోతే ఆవునూరి సంఘటననే పునరావృతం అవుతుందని అన్నారు. అభివృద్ధి పేరుతో మంత్రి కేటీఆర్ ప్రజలను నిలువున ముంచేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 30వరకు ఇసుక రీచ్‌లను బంద్ పెట్టకపోతే అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో నర్మాల నుంచి సిరిసిల్ల వరకు పాదయాత్రను చేస్తూ మానేరు పరివాహక ప్రాంతంలోని ప్రజలను చైతన్యపరుస్తామని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సీపీఐ ఎంఎల్ కార్యదర్శి సోమిశెట్టి దశరథం, వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రామ్, బీఎస్పీ జిల్లా నాయకుడు సత్యనారాయణ, టీడీపీ నాయకులు ఖరీమ్, పరిరక్షణ సమితి కన్వీనర్ బుస్స వేణు, నాయకులు కుసుమ విష్ణుప్రసాద్, జలగం ప్రవీణ్, కేకే యువసేన అధ్యక్షుడు మునిగేల రాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న
సెర్ప్ ఉద్యోగుల దీక్షలు

సిరిసిల్ల రూరల్ : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలంటూ చేపట్టిన నిరవధిక దీక్షలు సిరిసిల్లలో కొనసాగుతున్నాయి. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక దీక్షలు బుధవారంతో నాలుగో రోజుకు చేరుకున్నాయి. సెర్ప్ సంస్థలో 12 సంవత్సరాల నుంచి 29 మంది ఉద్యోగులు చాలీచాలనీ వేతనాలతో పనిచేస్తున్నారని వారిని ప్రభుత్వం గుర్తించడం లేదని నాయకులు వాపోయారు.. సెర్ప్‌లో పనిచేసే ఉద్యోగులకు భద్రత కల్పించి నెలకు రూ 18500 వేతనం ఇవ్వడంతోపాటు సెర్ప్ హెచ్ ఆర్ పాలసీని వర్తింపజేసి ఆరోగ్య భద్రత, బీమా కల్పించి హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరారు.. పనిభారం తగ్గించి స్త్రీనిధిలో అందించే ఇన్సెంటీవ్‌లను అందించాలని కోరారు.. అటెండర్లకు నెలకు రూ.10500 వేతనం ఇవ్వాలంటూ ఉద్యోగులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ కంప్యూటర్ ఆపరేటర్ల యూనియన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్, కళ్యాణి, లక్ష్మీ, సునీత, సంతోషి, కవిత, నరేష్, పాల్గొన్నారు.

నేడు డయల్
యువర్ డిపో మేనేజర్

సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల ఆర్టీసీ డిపో కార్యాలయంలో నిర్వహించనున్న డయల్‌యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుధవారం సిరిసిల్ల డిపో మేనేజర్ వెంకటరమణ కోరారు.డిపో పరిధిలోని ప్రయాణికులు తమ అమూల్యామైన సలహాలు, సూచనలు సందేహాలను గురువారం ఉదయం 10గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తున్న డయల్‌యువర్ డిపో మేనేజర్ ఫోన్ ద్వారా తెలియాజేయాలని కోరారు.9959225929కు ఫోన్ చేయాలని సూచించారు.

'నేరెళ్ల ఘటన'పై రాష్ట్రపతికి ఫిర్యాదు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : నేరెళ్ల ఘటన రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ వద్దకు చేరింది. బుధవారం అఖిలపక్ష పార్టీలకు చెందిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కోదండరాం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, నాయకులు బి.రాజా, అజీజ్‌బాషా, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సంపత్, గూడూరు నారాయణరెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు గురజాల రవీందర్, జేఏసీ నాయకులు గోపాలశర్మ, అంబటి శ్రీనివాస్‌లు రాష్ట్రపతిని కలిసి నేరేళ్ల ఘటనపై ఫిర్యాదు చేశారు.

సిరిసిల్ల నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా, జనవరి నుంచి ఇప్పటి వరకు ఇసుక లారీలు ఢీకొని చనిపోయిన సంఘటనలు, పోలీసుల చర్యలపై రామ్‌నాథ్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. పోలీస్ హింసకు గురైన బాధితులను అదుకోవాలని, బాధ్యులైన పోలీసులపై అట్రాసిటీ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఆఖరి మజిలీకి ఆధునిక హంగులు

● హుజూరాబాద్‌లో రూ. కోటి 80లక్షలతో హిందూ శ్మశాన వాటిక సిద్ధం
● రెండెకరాల స్థలంలో నిర్మాణం ● 30న మంత్రి ఈటల చేతుల మీదుగా ప్రారంభం



హుజూరాబాద్: హుజూరాబాద్‌లో ఎవరైనా చనిపోతే చిలుక వాగు సమీపంలో దహన సంస్కారాలు చేసేవారు. ఇల్లు లేని వారు చనిపోతే వారి బాధలు వర్ణనాతీతం. ఇంటి యజమానులు ఒప్పుకోకపోవడంతో రోడ్డుపైనే మృతదేహాన్ని పెట్టి దహన సంస్కారాలు చేసేవారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ హిందూ శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోటి 80 లక్షల రూపాయల నిధులు విడుదల చేశారు.

పూజా కార్యక్రమాల కోసం ప్రత్యేక గదులు

దహన సంస్కారాలు చేసిన అనంతరం కర్మ కార్యక్రమాలు చేసేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేశారు. కర్మ పూజలకు ప్రత్యేకంగా మండపం ఏర్పాటు చేశారు. ఈ మండపంలో ఒకే సారి నలుగురు కర్మ కార్యక్రమాలు చేసుకునేందుకు మండపాలు ఏర్పాటు చేశారు.

● అన్ని సౌకర్యాలు

హుజూరాబాద్‌లో నిర్మిస్తున్న శ్మశాన వాటికలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. హుజూరాబాద్ శివారులోని చిలుక వాగు సమీపంలో రెండెకరాల స్థలంలో శ్మశాన వాటికను నిర్మించారు. ఒకేసారి నాలుగు మృతదేహాలను దహనం చేసుకునేందుకు గద్దెల ఏర్పాటు, స్నానాలకు 16 బాత్‌రూంలు ఏర్పాటు చేశారు. చితా భస్మాన్ని భద్ర పరుచుకునేందుకు లాకర్ సౌకర్యం, అనాథ శవాల కోసం ప్రత్యేక హాల్ నిర్మాణం, దినకర్మ కోసం వెయ్యి మంది భోజనం వండేందుకు వంటశాల, డైనింగ్ హాల్ ఏర్పాటు, శ్మశాన వాటిక ముందు హరిచంద్ర, ధ్యాన శివుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రజలు కూర్చునేందుకు కుర్చీలు, గార్డెన్ ఉంది. శ్మశాన వాటిక చుట్టూ పూలమొక్కలను ఏర్పాటు చేశారు.

● ఇల్లు లేని వారి కోసం...

ఇల్లు లేని వారు చనిపోతే వారి కార్యక్రమాలు పూర్తయ్యేంత వరకు ఉండేందుకు ప్రత్యేక గదులను నిర్మించారు. పట్టణ జనాభా సుమారు 60వేలకు పైగా జనాభా ఉంది. ప్రతి రోజు ఒకరుఇద్దరు చనిపోతూ ఉంటారు. అద్దె ఇంట్లో ఉండేవారు తమ కార్యక్రమాలు చేసుకునేందుకు హిందూ శ్మశాన వాటికలోనే ఏర్పాట్లు చేశారు. మృతదేహాలను తరలించేందుకు రెండు వాహనాలు ఏర్పాటు చేశారు.



శ్మశాన వాటిక ముఖద్వారం



శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన గార్డెన్



నాటిన మొక్కలు

జిల్లాకే ఆదర్శం హుజూరాబాద్ శ్మశాన వాటిక...

వడ్లూరి విజయ్‌కుమార్, నగర పంచాయతీ చైర్మన్, హుజూరాబాద్

హుజూరాబాద్‌లో హిందూ శ్మశాన వాటిక ఏర్పాటు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు తాను స్వయంగా దగ్గరుండి శ్మశాన వాటికను నిర్మించాం. అన్ని హంగులతో ఈ శ్మశాన వాటికను నిర్మించి ఆహ్లాదాన్ని పంచేందుకు వివిధ రకాల పూల మొక్కలు, చెట్లను నాటాం. ఇల్లు లేని వారికి ఈ శ్మశాన వాటిక ఎంతో ఉపయోగపడుతుంది. శ్మశాన వాటిక ఎదుట ధ్యాన శివుడి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శ్మశాన వాటికను మంత్రి ఈటల రాజేందర్, స్పీకర్ మధుసూధనచారి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. శ్మశాన వాటిక నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఈటల రాజేందర్‌కు కృతజ్ఞతలు.



నీరు తక్కువ సాగు ఎక్కువ

● 'తడపడం.. ఆరబెట్టడం'తో వరిలో అధిక దిగుబడులు
● వరిలో ఆధునిక యాజమాన్య పద్ధతి



ఇల్లంతకుంట: వరిపంటకు నీటి వినియోగం ఎక్కువ. వర్షాభావం వల్ల బావుల్లో భూగర్భజలాలు తగ్గిపోయినప్పుడు ఉత్పత్తిలో వ్యత్యాసం కనబడుతోంది. ఆధునిక వ్యవసాయ పద్ధతి అయిన 'తడపడం.. ఆరబెట్టడం' ద్వారా తక్కువ నీటితో సాగు విస్తీర్ణాన్ని పెంచవచ్చునని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 4వేల 250హెక్టార్ల విస్తీర్ణంలో వరిపంటను సాగుచేశారు. 'తడపడం ఆరబెట్టడం' పద్ధతిని వినియోగించినట్లయితే పంటలు ఎండిపోకుండా కాపాడవచ్చును.

సాధారణంగా నాటువేసిన దశ నుంచి చివరిపొట్ట దశ వరకు రెండు సెం.మీ నీరు మాత్రమే పొలంలో నిల్వ ఉంచాలి. కానీ చాలా మంది రైతులు 5సెం.మీ నీటి వరకు పంట పండే పొలంలో నీటిని నిల్వ ఉంచుతారు. దీని వల్ల నీరు వృథాకావడమే కాకుండా చీడపీడల బారిన పడే అవకాశం ఉంటుంది. ఈ సమస్యలను అధిగమించడానికి అంతర్జాతీయ పరిశోధన సంస్థ వారు సాగునీటి యాజమాన్యంలో 'తడపడం ఆరబెట్టడం' అనే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ పద్ధతిలో వరి పొలంలో నీరు ఉపరితలం నుంచి 5సెం.మీ లోతుకు పడిపోయిన తర్వాత నీటిని పెట్టడం, దాంతోపాటు ఒక ఎకరానికి 2సెం.మీ వరకు మాత్రమే నారుకు నీరు ఉండేలా నీరు పెట్టడానికి ఎంత సమయం పడుతుంది..? ఎన్ని లీటర్ల అవసరం అవుతుందో లెక్కిస్తారు.

'తడపడం.. ఆరబెట్టడం' అంటే..

ఈ విధానంలో వరిపొలంలోని నీటిమట్టాన్ని కొలుస్తారు. 30సెం.మీ కేసింగ్ పైప్‌నకు ఐదు సెం.మీ ఒక రంధ్రాన్ని చేసి ఆ రంధ్రాలు ఉన్నంత వరకు పైపును భూమిలో పాతిపెడతారు. వరిపొలంలో నీరు తగ్గినప్పుడు కేసింగ్ పైప్‌లో నీటిమట్టం తగ్గినట్టు కనిపిస్తుంది. ఈ పద్ధతిలో ఎన్నిరోజులకు నీరు పెడుతున్నాం, ఎంత సమయంలో త డుస్తుందో తెలుస్తుంది. ఈ విధానాన్నే 'తడపడం ఆర బెట్టడం' అంటారు. దీని ద్వారా నీటి వినియో గం సమర్థవంతంగా జరగడ మే కాకుండా భూగర్భజలా లు పడిపోకుండా కాపాడుకోవచ్చు.



అధిక నీటితో చీడపీడలు వస్తాయి..

ఉమాపతి, వ్యవసాయాధికారి ఇల్లంతకుంట

వరిపొలంలో అధిక నీటిని ఉంచడం వల్ల చీడపీడలు ఆశిస్తాయి. భూమిని చదునుగా చేసి తర్వాత 'తడపడం ఆరబెట్టడం' చేయాలి. దీని వల్ల తక్కువ నీటితో సాగువిస్తీర్ణం పెరగడమే కాకుండా దిగుబడి ఎక్కువగా వచ్చి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చును.




పార్వతీ పుత్ర.. పర్యావరణ మిత్ర

● కాలుష్య నిరోధానికి సింగరేణి సహకారం ● మట్టి విగ్రహాల తయారీ... ఉచితంగా పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ : బొగ్గును వెలికితీస్తూ జాతికి వెలుగులను ప్రసాదిస్తున్న సింగరేణి పర్యావరణ పరిరక్షణలోనూ ముందు నిలుస్తోంది. మొక్కలు పెంచడం, ఇంధన వాడకం తగ్గించడం అంశాలపై ఉద్యోగుల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న సింగరేణి సంస్థ వినాయక చవితికి మట్టివినాయక ప్రతిమలే నెలకొల్పేలా విశేష కృషి చేస్తోంది. రామగుండం ఏరియా-2 యాజమాన్యం ఏనిమిదేళ్లుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో వచ్చే అనర్థాలను తెలియజెపుతూ, మట్టి విగ్రహాలపై చైతన్యం పెరిగేలా ర్యాలీలు, కార్మికవాడల్లో విస్తృతప్రచారం చేపడుతోంది. 2011లోహైదరాబాద్ నుంచి మట్టి వినాయక ప్రతిమలను తెప్పించి స్థానిక మండపాల నిర్వాహలు కొనుగోలు చేసేలా ప్రోత్సహించారు. 2012 నుంచి స్థానికంగానే విగ్రహాలను తయారుచేసేందుకు ప్రతి ఏటా బెంగాల్‌కు చెందిన విగ్రహ తయారీ దారుల ను పిలిపించి, వారికి స్థానికంగా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తోంది. మరోవైపు ప్రజలను భాగస్వాములను చేసే కార్యక్రమాలు నిర్వహించిన కాలనీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కేవలం మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతిష్టిస్తున్నారు. ఇళ్లలోసైతం ప్రతిష్టించుకోవడానికి వీలుగా చిన్న మట్టి విగ్రహాలను తయారు చే యించి సింగరేణి సేవా సమితి ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇక్కడ తయారవుతున్న విగ్రహాలకు చాలా డిమాండ్ ఉంది. వేములవాడ, కోరుట్ల వంటి ప్రాంతాల నుంచి మండలపాల నిర్వాహకులు విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. రెండు నెలలుగా కోల్‌కత్తానుంచి వచ్చిన ఐదుగురు కళాకారులు 100 పెద్ద సైజు ప్రతిమలు, 1000 వరకు చిన్న ప్రతిమలను రూపొందించారు.

మట్టి, సహజసిద్ధమైన రంగులతోనే తయారుచేస్తాం


సుజయ్‌పాల్, విగ్రహాల తయారీదారుడు



వినాయక విగ్రహాను కేవలం మట్టి, గడ్డి, ఉనుక, కర్రలతో, సహజసిద్ధమైన వాటర్‌ప్రూఫ్ రంగులతో మాత్రమే తయారు చే స్తాం. వీటిని నీటిలో నిమ్మజనం చేసినపుడు సులువుగా కలిసిపోతాయ. ఇప్పటి వరకు 110 పెద్ద విగ్రహాలను, తయారు చేశాం. రంగులు వేయడమే మిగిలింది. మరో 1000 వరకు చిన్న విగ్రహాలను తయారుచేయాల్సి ఉంది. ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాల కంటే ఏ మాత్రం తీసిపోని రీతిలో మట్టివిగ్రహాలను తీర్చిదిద్దాం. ఫినిషింగ్ మట్టిని బెంగాల్ నుంచి తీసుకువచ్చాం.

మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా అవగాహన కల్పించాం

రాజారెడ్డి, ఆర్జీ-2 పర్యావరణ అధికారి



స్థానికంగా ఎక్కువగా కార్మికులే ఉండడంతో మండపాల నిర్వాహకులకు కేవలం మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా ప్రతి ఏడాది విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం. మొదట్లో హైద్రాబాద్ నుంచి విగ్రహాలను తీసుకువచ్చాం. స్పందన రావడంతో స్థానికంగానే బెంగాల్ కళాకారులను రప్పించి విగ్రహాలను తయారు చేయిస్తున్నాం. మేం చేసిన ప్రయత్నానికి తోడు ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెరగడంతో మట్టి విగ్రహాలకు అనూహ్య స్పందన వస్తోంది. పెద్దపల్లి, మంచిర్యాల వంటి ప్రాంతాలనుంచి మట్టివిగ్రహాలు కావాలని మమ్మల్ని సంప్రదిస్తున్నారు.

పర్యావరణ హితమే మన సంస్కృతి

జగన్నాథాచార్యులు, అర్చకులు



పర్యావరణహితం భారతీయ సంస్కృతిలో భాగం. మన పండుగలు, ఉత్సవాల పరమార్థం సమాజహితాన్ని కాంక్షించేవి. కానీ వాటి పరమార్థాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలి. మన ఉత్సవాలు ప్రకృతికి మేలే చేసేలా ఉండాలి. చెట్టు, పుట్ట, జీవరాశులని పూజించడం మన భారతీయ జీవన విధానం. ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించడం శ్రేయస్కరం. ప్రభుత్వాలు కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది.

ఏటా ఎదురు చూపులే..!

● మరమ్మతులకు నోచుకోని కాలువలు ● చివరి భూములకు అందని నీరు ● ఎస్సారెస్పీ కాలువల మరమ్మతుల కోసం రూ.890 కోట్లు మంజూరు

ఆంధ్రజ్యోతి. జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలు రూపం కోల్పోయాయి. అనేక మలుపులు, కొండలు, గుట్టల మధ్య నుంచి వెళ్తున్న కాలువలు పగుళ్లు చూపాయి. మరమ్మ తులు లేక ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మొదటి దశ కింద ని జామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని 9,68,640 ఎకరాలకు సాగునీరు అందాలి. రామగుండం ఎన్‌టీపీసీ అవసరాలకు 7.90 టీఎంసీలు, మంచి నీటి అవసరాల కోసం 5.50 టీఎంసీలు అందించాల్సి ఉంటుంది. మంచినీటి అవసరా లకు ఉపయోగపడుతున్నా పంటలకు మాత్రం పూర్తిస్థాయిలో అందడం లేదు.

శిథిలమైపోయిన కాలువలు

అక్కడక్కడా ప్రధాన కాలువలు, ఉప కాలువల మరమ్మతు లేకపోవడంతో ప్రాజెక్ట్‌లో నీరు ఉన్నా చివరి భూములకు అందడం లేదు. జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, మేడిపల్లి, పెగడపల్లి, మల్యాల, జగిత్యాలలో చాలా చోట్ల కాలువలు పగుళ్లు చూపాయి. మల్యాల మండలం మానాల వద్ద గండి పడగా, తాత్కాలికంగా అధికారులు పూతలు పూసి వదిలేయడంతో ఏడాది క్రితం పెద్ద ప్రమాదం జరిగింది. మూడు గ్రామాల్లో పంట నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగింది. చొప్పదండి, పెద్దపల్లి, మంథని ప్రాంతాల్లో కూడా కాలువలు పగుళ్లు చూపి, ఆనవాళ్లు కోల్పోయాయి. కాకతీయ కాలువ ద్వారా 9300 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు నిర్ణయిం చినా ఇప్పటికీ లక్ష్యం చేరలేదు. మెట్‌పల్లి, మేడిపల్లి, మల్యాల, కొత్తపెల్లి సమీపంలో ప్రధాన కాలువలకు గండ్లు పడ్డాయి. ఇప్పుడు 7 వేల నుంచి 8 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే సరఫరా అవుతోంది. ప్రాజెక్టు నుంచి 9300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే జగిత్యాల వచ్చేవరకు 8500 క్యూసెక్కులకు చేరుకుంటుంది. ఎల్‌ఎండీకి వచ్చేసరికి 7 వేల క్యూసెక్కులకు చేరుకుంటుంది. కాలువలు బలహీనంగా ఉండటం వల్ల పూర్తిస్థాయిలో నీరు విడుదల చేస్తే గండ్లు పడే ప్రమాదం ఉంది.

మరమ్మతుల కోసం రూ.890 కోట్లు మంజూరు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో కాకతీయ కాలువ కింద 5,36,328 ఎకరాల ఆయకట్టు ఉంది. డిస్ట్రిబ్యూటరీ-5 నుంచి డిస్ట్రిబ్యూటరీ-83 ఎ వరకు జగిత్యాల జిల్లాలో, డిస్ట్రిబ్యూటరీ-94 వరకు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో సాగునీరు అందుతోంది. చాలా చోట్ల డిస్ట్రిబ్యూటరీ కాలువలు పగుళ్లు చూపాయి. చాలా ఏళ్ల నుంచి ఇవి మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఇటీవల ప్రభుత్వం కాలువల మరమ్మతు కోసం 0 నుంచి 284 కి.మీ. వరకు ఉన్న కాకతీయ ప్రధాన కాలువతో పాటు డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు రూ.890 కోట్లు విడుదల చేసింది.

సిబ్బంది లేక కొరవడుతున్న పర్యవేక్షణ

సిబ్బంది లేక పోవడంతో కాలువపై పర్యవేక్షణ లేకుండా పోయింది. 1963లో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినప్పటికీ 1985 నుంచి ఉద్యోగ నియామకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గత కొద్ది రోజుల నుంచి ప్రభుత్వం నియామకాలను నిలిపివేసింది. ప్రతియేటా ఉద్యోగులు పదవీ విరమణ పొందుతుండగా, ఉన్న అధికారులు, సిబ్బందిపై పనిభారం పెరిగింది. ఏఈ, డీఈల రిక్రూట్‌మెంట్ కొంత మేరకు జరుగుతున్నా గ్రామ స్థాయిలో పర్యవేక్షించే లష్కర్‌లు, వర్క్ ఇన్‌స్పెక్టర్ల భర్తీ పూర్తిగా నిలిచిపోయింది. ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో లష్కర్‌ల నియామకం జరుగగా, ఆ తర్వాత లేకపోవడంతో ఇప్పుడు ఉన్నతాధికారులే కాలువల వెంట వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.



మేడిపల్లి సమీపంలో కాలువకు పడిన గండి

25.29 టీఎంసీలకు చేరిన నీటిమట్టం

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లోకి నీరు వస్తోంది. బుధవారం ఉదయం 6 గంటలకు 27,405 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో నీటిమట్టం 24.785 టీఎంసీ (1067.70 అడుగులు)లుగా నమోదైంది. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇన్‌ఫ్లో 7,882 క్యూ సెక్కులకు పడిపోయింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత మళ్లీ కాస్త వరద నీరు పెరుగుతూ రాగా, సాయంత్రం 6 గంటలకు 16,336 క్యూసెక్కులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు)లు కాగా, బుధవారం సాయంత్రం వరకు 25.292 టీఎంసీ(1068 అడుగులు)లకు చేరుకుంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 39.953 టీఎంసీ(1075.10 అడుగులు)లుగా ఉంది.

ఉద్యోగుల కొరత ఇబ్బందిగా మారింది..: రాజేశ్వర్ రెడ్డి, ఈఈ, ఎస్సారెస్పీ



ఉద్యోగుల కొరత వల్ల కాలువల పర్యవేక్షణ ఇబ్బందిగా మారింది. ఆయకట్టు చివరి భూములకు నీరందాలంటే ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఔట్ సోర్సింగ్‌లో నైనా వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లష్కర్‌లను నియమిస్తే పూర్తి స్థాయిలో రైతులకు నీరందే అవకాశం ఉంటుంది.

కాలువల మరమ్మతు పనులు చేపట్టాలి..: అయిలవేణి గంగాధర్, తాటిపెల్లి,జగిత్యాల మండలం



కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల చేస్తున్నప్పటికీ కాలువలు చెడిపోయి పూర్తిస్థాయిలో నీరు అందడం లేదు. ప్రభుత్వం పునరుజ్జీవం పేరిట ఎత్తిపోతల పథకాలు చేపడుతున్నప్పటికీ కాలువల మరమ్మతుపై దృష్టి పెట్టాలి. పూర్తిస్థాయి నాణ్యతతో ఉప కాలువలను మరమ్మతు చేస్తే రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుంది.



సూక్తి

సేవను మించిన ఆనందం లేదు సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ....
2. HAET ....
3. THBA ....
4. RSHU ....

చెప్పగలరా?


నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను

జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను

గుడిలో ఉన్నా కానీ బడిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు

జంబ్లింగ్ వర్డ్స్ :

1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

తారకరామా - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.30,12.45,4.00, 6.45, 10.15 బిగ్‌స్ర్కీన్: 9.00,7.30PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి

INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్

TIVOLI 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
